కరీంనగర్ వార్త
బుధవారం 03, ఆగస్టు 2022 16 పేజీలు

## దళితుల సంక్షేమం కోసమే దళిత బంధు పథకం



2వపేజీలో...



- గతంలోనే వీఆర్వో వ్యవస్థ రద్దు చేసిన ప్రభుత్వం
- వీఆర్వోలను వివిధ శాఖలలో సర్దుబాటు
- రెవెన్యూలో మినహాయింపుపై గుర్రు
- స్పష్టత లేదంటూ వ్యతిరేకిస్తున్న సంఘాలు
- ఆర్డర్ కాపీలను తీసుకోని వైనం
- ఆందోళన బాటలో వీఆర్వోలు

# డోలాయమానంలో వీఆర్వోలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి)లను రెవెన్యూశాఖను మినహాయించి ఇతర ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయడంపై వీఆర్వోల సంఘాలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం.121 ప్రతిపై వీఆర్వోలు ఆందోళన చెందుతున్నారు. వీఆర్వోలు ఒక్క భూపరిపాలన విధులు మాత్రమే చూడడం లేదని.. మొత్తం 54 రకాల విధుల్లో అది ఒకటని, తమను ఇతర శాఖలకు పంపితే మిగతా 53 విధులను ఎవరు నిర్వర్తించాలని ప్రశ్నిస్తున్నారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా, సీనియారిటీని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వీఆర్వోల సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

2 లో..

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

2వపేజీలో...







## అధ్యాత్మికత ఉట్టిపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 02, ప్రభాత వార్త:** వేముల వాడ పట్టణం లో అధ్యాత్మికత ఉట్టి పడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతి మున్సి పల్ అధికారుల ను ఆదేశించారు.

2వ పేజీలో...












# డోలాయమానంలో వీఆర్వోలు

మొదటి పేజీ తరువాయి

కోర్టు ఉత్తర్వులు జారీ అయ్యే వరకు జిల్లా కలెక్టర్లు ఇచ్చే సర్దుబాటు ఉత్తర్వులను తీసుకోవద్దని అంతర్గతంగా నిర్ణయించారు.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వీఆర్వోలు 574 మంది ఉన్నారు. కరీంనగర్‌లో 170 మంది, జగిత్యాలలో 187, పెద్దపల్లిలో 118, సిరిసిల్లలో 99 మంది వీఆర్వోలున్నారు. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్, హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లలో 205 గ్రామాలున్నాయి. 193 మంది వీఆర్వోలకు గాను పలువురు మరణించగా 170 మంది మిగిలారు. వివిధ జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు లక్కీ డ్రా ద్వారా కేటాయింపులు చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ ఆర్వి కర్ణన్ లక్కీ డ్రా పద్ధతిలో వీఆర్వోలకు ఆయా శాఖల్లో కేటాయింపులు చేశారు. అయితే అప్పటి నుంచి ఆయాశాఖల సర్దుబాటు ఉత్తర్వులను వీఆర్వోలు తీసుకోలేదు. అయితే అధికారుల సమాచారం మేరకు అందరికీ ఉత్తర్వులను అందజేయడం జరిగిందని చెబుతున్నారు. కాగా విధుల్లో చేరేందుకు వీఆర్వోలు నిరాకరిస్తున్నారు. జీవోలో స్పష్టత లేదని చెబుతున్నారు. సర్వీసు, పదోన్నతుల్లో అన్యాయం జరుగుతుందని వాపోయారు. తమను రెవెన్యూశాఖలోనే కొనసాగించాలని కోరుతున్నారు. అప్పటివరకు పోరాటం చేస్తామని, ఆర్డర్లు తీసుకోబోమని స్పష్టం చేస్తున్నారు. మంగళవారం కరీంనగర్‌లో వీఆర్వోలు సమావేశమై భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను కలిసారు. తమకు జీవోపై స్పష్టత లేదని, ఆర్డర్లు తీసుకోలేమని చెప్పుకున్నట్లు తెలియజేశారు.

**పటేల్ వ్యవస్థ నుంచి...:** దశాబ్దాల చరిత్రపటేల్, పట్వారీ వ్యవస్థను 1984లో నాటి సీఎం ఎన్టీఆర్ రద్దు చేశారు. వారి స్థానంలో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (వీఏవో) వ్యవస్థను తెరపైకి తెచ్చారు. 2002లో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. పంచాయతీరాజ్, రెవెన్యూ ఇతర శాఖల నుంచి వచ్చిన వారికి పంచాయతీ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. అప్పట్లో వీరు రెవెన్యూ, పంచాయతీరాజ్ రెండు విధులు నిర్వర్తించారు. ఆరోపణలు రావడంతో 2007లో నాటి సీఎం వైఎస్ ఈ వ్యవస్థను రద్దు చేసి, వీఆర్వో వ్యవస్థ తీసుకొచ్చారు. 2020 సెప్టెంబర్‌లో వీఆర్వో వ్యవస్థను సీఎం కెసిఆర్ రద్దు చేశారు.

**వీఆర్వోల పేరు కనుమరుగు..:** కొత్త రెవెన్యూ చట్టం ద్వారా 2020 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే.. రైతుల నుంచి వీఆర్వోలు పెద్ద ఎత్తున లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయి. రెవెన్యూ రికార్డుల తారుమారుకు కూడా వీఆర్వోలే ప్రధాన బాద్యులని తెలంగాణ ప్రభుత్వం బావించింది. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే వీఆర్వో వ్యవస్థ ఉండరాదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారు. అప్పట్నుంటి వీఆర్వోలు వారిని రెవెన్యూశాఖలోనే కొనసాగించాలని ప్రతిపాదనలు తెస్తున్నారు. ఈ వ్యవస్థ రద్దయి దాదాపు 22 నెలలవుతుంది. అప్పట్నుంచి జాబ్ చార్ట్ లేకుండానే కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్వోలు



విధులు నిర్వహిస్తూ వచ్చారు. చివరకు ప్రభుత్వం వారిని ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయాలని నిర్ణయించింది.

**రెవెన్యూకు నో...:** వీఆర్వోలను ఎక్కువగా నీటి పారుదల, పంచాయతీరాజ్, విద్య, వైద్యశాఖలకు కేటాయించారు. జిల్లాల్లో హెచ్‌వోడీల పరిధిలోకి వచ్చే విభాగాల్లోని ఖాళీల్లో వీఆర్వోలను సర్దుబాటు చేయలేదు. దేవాదాయ,ఎక్సైజ్, పన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖలోకి కూడా వీరిని తీసుకునేందుకు అనుమతినిచ్చిన ఆర్థిక శాఖ భూ పరిపాలన విభాగం(రెవెన్యూశాఖ)లోకి తీసుకునేందుకు అనుమతించలేదు. వీఆర్వో వ్యవస్థ రద్దుతో రెవెన్యూలో పనిఒత్తిడి పెరుగుతుందని, పరిపాలన, ఎన్నికలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రకృతి వైపరీత్యాలు, ధ్రువపత్రాల జారీ, సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలకు విఘాతం కలుగుతుందని రెవెన్యూ సంఘాలు పేర్కొంటున్నాయి. పరిపాలన సౌకర్యార్థం ప్రతి మండలానికి ఐదుగురు అదనపు సిబ్బందిని వెంటనే కేటాయించాలని రెవెన్యూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..



**అందరికీ ఉత్వర్వులు జారీ చేశాం**

**శ్యాం ప్రసాద్‌లాల్, అదనపు కలెక్టర్, కరీంనగర్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలోని 170 మంది వీఆర్వోలకు ఇతర శాఖల సర్దుబాటు ఉత్తర్వులను అందజేయడం జరిగింది. లాటరీ తీసి శాఖలను కేటాయించాం.. ఉత్తర్వులను వివిధ మార్గాల ద్వారా అందించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తాం. ఉత్వర్వులు అందిన వారు విధుల్లో చేరాలి.



**రెవెన్యూలోనే కొనసాగించాలి**

**తాళ్లపల్లి రాజమల్లు, కరీంనగర్ జిల్లా వీఆర్వో జేఏసీ చైర్మన్**

ప్రభుత్వ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం బాధాకరం.. కనీసం సంప్రదింపులు, సీనియారిటీని, అర్హతలు పరిగణలోకి తీసుకోకుండానే ఉత్వర్వులు జారీ చేశారు. సర్వీసు పరంగా, పదోన్నతుల్లో తమకు అన్యాయం జరిగే అవకాశముంది. రెవెన్యూశాఖలోనే కొనసాగించాలి.. కోర్టుకు వెళ్లాము.. ఉత్తర్వులు అనుకూలంగా వస్తాయని ఆశిస్తున్నాం.. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** తల్లిపాలు అమృతంతో సమానమని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం కరీంనగర్ మాతాశిశు కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో విశేషాలు ఉన్న తల్లిపాల గొప్పదనం తెలియక పిల్లకు సరిగా తల్లిపాలు ఇవ్వడం లేదన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలు శిశువు రోగనిరోదకశక్తి పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఉంటాయన్నారు.తల్లిపాలతో రోగ నిరోదక శక్తి అబివృద్ధి చెంది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యత ఉంటుందన్నారు. సాధారణ ప్రసవాలతో తల్లికి భవిష్యత్తులో ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయన్నారు. ఆపరేషన్ల ద్వారా బిడ్డను కనడం వల్ల తల్లి బిడ్డలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయన్నారు. అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలింత అంగన్‌వాడీలో తమ పేరు నమోదు చేసుకుని అంగన్‌వాడీ సేవలను స్వీకరించాలన్నారు. బిడ్డ బరువును అంగన్‌వాడీ టీచర్ ఎప్పటికప్పుడు పరిశీలించి తద్వారా పోషకాహారం ఎంత మోతాదులో ఇవ్వాలని అవగాహన కల్పిస్తారన్నారు. గర్భిణీ, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే బోజనం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.పద్మావతి, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, సిడిపివోలు, ఆస్పత్రి సిబ్బంది తదితరులున్నారు.

# అధ్యాత్మికత ఉట్టిపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలి

**- మూలవాగుకు ఇరువైపుల బండ్ అభివృద్ధి చేయాలి**

**- వారం రోజుల్లో ప్రతిపాదనలు..నెల రోజుల్లో పనులు పూర్తి కావాలి**

మొదటి పేజీ తరువాయి



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 02, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో అధ్యాత్మికత ఉట్టిపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణ అభివృద్ధి ప్రగతిపై అధికారులతో జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో తెలంగాణ తల్లి చౌరస్తా, కొండగట్టు వెళ్ళే మార్గంలో జంక్షన్‌లను ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఇప్పటికే మున్సిపల్ అధికారులు వంతెనతో సహ గుర్తించిన 23 ప్రదేశాల్లో వేములవాడ చరిత్ర, అద్యాత్మికత ఉట్టిపడేలా వాల్ పెయింటింగ వేయించలన్నారు. పాదచారుల సౌకర్యార్థం పట్టణంలో మోడ్రన్ ఫుట్‌పాత్‌లను రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేయలన్నారు. వీది వ్యాపారుల కోసం మోడ్రన్ వీధి దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేయాలని పట్టణంలో అధునాతన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూలవాగుకు ఇరువైపులా బండ్ అభివృద్ధి చేయాలని సూచించిన పనులకు సంబందించి వారం రోజుల్లో ప్రతిపాదనలు పంపి పనులు ప్రారంభించాలన్నారు. మొత్తం పనులు నెల రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్‌డిఓ లీల, మున్సిపల్ కమీషనర్ శ్యాంసుందర్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహసీల్దార్ రాజు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం కోసమే దళిత బంధు పథకం

మొదటి పేజీ తరువాయి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి, ప్రభాతవార్త :** సమాజంలో దళితులు చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, దళితుల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గానికి చెందిన వంద మంది దళితబంధు లబ్ధిదారులకు స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దళితబంధు యూనిట్లను జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ గుగులోతు రవితో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దళితుల్లో పేదవారిని గుర్తించి వారికి ఉపాధి కల్పిస్తూ వారు అభివృద్ధి చెందేలా వందశాతం సబ్సిడీతో వారి ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఇట్టి పథకాన్ని ప్రవేశపెట్టారని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇట్టి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి పథకం విజయం సాధించడం లబ్ధిదారుల చేతుల్లోనే ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ తన విశ్వాసంతో ప్రవేశపెట్టిన పథకాన్ని సార్థకత అయ్యేలా పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. లబ్ధిదారులు పొందిన యూనిట్‌ను సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. దళితబంధు పథకం నిరంతరంగా జరిగే ప్రక్రియ అని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1500 మంది లబ్ధిదారులకు అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్వరలో లబ్ధిదారుల ఎంపిక ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కొందరు లబ్ధిదారులకు పథకం కింద ట్రాక్టర్లు పంపిణీ చేయగా, మరికొందరికి కార్లను మరికొందరికి టెంట్‌హౌస్ సామాగ్రి, మరికొందరికి ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామంలో వరినాట్ల సంబరాల కార్యక్రమంలో భాగంగా మహిళా రైతులతో కలిసి నాట్లు వేశారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మహిళా కూలీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ, వెల్గటూర్ జడ్పీటీసీ సభ్యురాలు సుధారాణి, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సొల్లా భీమన్న, ఏఎంసి వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, టిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారించాలి

**టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అరెస్ట్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ లోపాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. మంగళవారం కాళేశ్వరం పంపుహౌజ్ సందర్శనకు వెళుతుండగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి పెద్దపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సంధర్బంగా కోదండరాం మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో పర్యటించి, కాళేశ్వరం పంపు హౌజ్ పరిశీలనకు వెళుతున్నందుకు పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.



పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరన్నారు. కాళేశ్వరం లక్ష్మీ పంపుహౌజ్ వద్ద పోలీసుల నిర్బంధాలు కొనసాగడమేమిటని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణ లోపాల కారణంగా ఎంత నష్టం జరిగిందని పరిశీలను వెళ్తున్నందుకు అడ్డుకోవడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ముంపు ప్రాంతాలను, కన్నెపల్లి పంపు హౌజ్‌ను పరిశీలించి ఎంత మేరకు నష్టం వాటిల్లిందో అంచనాలు తెలుసుకోవడానికే ఈ పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టులోని నిర్మాణ లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కె.చంద్రశేఖర్ రావు ను మంగళవారం ప్రగతి భవన్‌లో కలసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిసి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జగిత్యాల నియోజక వర్గ పరిధిలో పలు రోడ్లు,వంతెనలు పూర్తిగా దెబ్బతిన్నాయని రోడ్లు , వంతెనల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.బీర్‌పూర్ మండల రోళ్ల వాగు ప్రాజెక్టు మరియు అర గుండాల ప్రాజెక్టు లకు నష్టం వాటిల్లింది అని, నీటి నిల్వ నీటి నిల్వ సామర్థ్యం లేకుండా పోయిందని ప్రాజెక్టు కట్ట మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయాలని దాదాపు వెయ్యి ఎకరాలతో పంటనష్టం జరగడమే కాక ఇసుక మేటలు వేయడం వల్ల పంటసాగుకు ఇబ్బందిగా మారిందని రైతులకు నష్ట పరిహారం అందజేయాలని వారికి బాసటగా నిలవాలని ముఖ్యమంత్రి ని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# వరద నష్టంపైన మంథని నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

### ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కురిసిన భారీ వర్షాలు వరదల మూలంగా కోట్లాదిరూపాయల ఆస్తి నష్టం జరిగిందని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను తెప్పించుకుని మంథని నియోజకవర్గానికి పరిహారం కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించాలని ఎఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు సమగ్రనివేదికతోపాటు లేఖ రాశారు. మంథని నియోజకవర్గం పరిధిలో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలోని అన్ని బారీ వర్షాలు వరదలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో మంథని మున్సిపల్ పరిధిలోని అనేక వార్డులు నీటమునిగాయని వీటితో పాటు మంథని, మహాదేవపూర్, పలిమెల, కాటారం, మహాముత్తారం, మల్హర్‌లోని అనేక గ్రామాల్లోకి నీరు చేరటరంతో పంటలతో పాటు ఇండ్లు, దుకాణాలు, పశువులను నష్టపోవటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంథని నియోజకవర్గాన్ని ముంపు నియోజకవర్గంగా గురి ్తంచి ప్రతే ్యక ప్యాకేజీని ప్రకటించాలని ఆయన కోరారు. వరదలతో ఇండ్లు కూలిపోయిన వారికి డబల్‌బెడ్‌రూంతో పాటు రూ.25వేల నిత్యవసర సరకులు, ప పాక్షికంగా ఇండ్లు కోల్పోయిన వారికి రూ.50వేలతో పాటు నిత్యవసర సరుకులు అదేవిధంగా ఇంటిలోకి వరదనీరు చేరిన వారికి రూ.25వేలతో పాటు నిత్యవసర సరకులు ఇవ్వాలని ఆయన కోరారు. మంథని నియోజకవర్గంలో 1200 ఎకరాల్లో ఇసుకమేట వేసిందని ఇసుకమేట వేసిన ప్రతి ఎకరానికి రూ.1లక్ష పరిహారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా 28వేల ఎకరాల పంట కోల్పోయిందని వీరికి రూ.50వేల పరిహారం ఇవ్వాలన్నారు. వరదల మూలంగా నియోజకవర్గంలో అనేక రోడ్లు, చెరువులు తెగిపోయాయని, విద్యుత్ సబ్‌స్టేషన్లు చెడిపోయాయని వీటిని యుద్ధప్రాతిపదిక మరమ్మత్తులు చేయాలన్నారు. నియోజకవర్గంలోని మంథని మండలంలో 500 ఇండ్లు కాటారం మండలంలో 400ఇండ్లు, రామగిరి మండలంలో 65ఇండ్లు, మల్హార్ మండలంలో 542 ఇండ్లు, పలిమెల మండలంలో 120 ఇండ్లు, మహాదేవపూర్ మండలంలో 200 ఇండ్లు దెబ్బతిన్నాయని ఆయన వివరించారు. మంథని నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల నుండి కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ పంటలు నష్టపోతున్నా ఇంతవరకు ఏలాంటి పరిహారం ప్రభుత్వం నుండి రాలేదన్నారు. అదేవిదంగా గోదావరిపరివాహక మంథని డివిజజన్ గ్రామాల్లో 1200 విద్యుత్ స్థంబాలు, 493 డిటిఆర ఎస్ ట్రాన్స్‌ఫార్మర్లు, 10కెఎం లైన్లు అదేవిదంగా కాటారం డివిజన్ గ్రామాల్లో 800 విద్యుత్ స్థంబాలు, 650 ట్రాన్స్‌ఫార్మర్లు, 15కెఎం వరకవు విద్యుత్‌లైన్లు దెబ్బతిన్నాయని ఆయన పేర్కొనా్రను. వీటితో పాటు వరదనీటిలో విలువైన ఎరువుల దుకాణాలు, రైస్‌మిల్లర్ల బియ్యం, వడ్లతో పాటు అనేక విధాలుగా ప్రజలు నష్టపోయారని వీటిపైన ప్రభుత్వం స ్పందించి తక్షణమ్రే మంథని నియోజకవర్గానికి ప్రత్యేక ప్యాకేజీద్వార నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించాలని ఆయన కోరారు.



# సీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

### ఎమ్మెల్యేపైన తప్పుడు ప్రచారం చేసేవారిపపై చర్యలు తీసుకోవాలి



మంథని - ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపైన సోషల్‌మీడియాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ అసభ్య పదజాలంతో మనోభావాలు దెబ్బతీసేవిధంగా పోస్టింగులు పెట్టిన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం సీపీ చంద్రశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. గతకొద్ది కాలంగా సోషల్‌మీడియాలో టిఆర్‌ఎస్‌కు చెందినవారు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపైన వ్యక్తిగతంగా వారి కుటుంబసభ్యులపైన అసభ్యపదజాలంతో అసభ్యకరంగా సోషల్‌మీడియాలో పోస్టులు చేస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యవహారిస్తున్నారని వారు పేర్కొన్నారు. సోషల్‌మీడియా ద్వార అసభ్యపదజాలంతో పోస్టులు పెడుతున్న వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు సీపీకి ఫిర్యాదు చేశారు. ఈ కార ్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్గ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, డిసిసి మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా, మాజీ సర ్పంచ్ ఒడా ్నల శ్రీనివాస్, నాయకులు భూపెల్లి రాజయ్య, పేరవేన లింగయ్యయాదవ్, మార్కా నిహారిక, పోచం, బుజ్జిబాబు, కొప్పుల గణపతి, పెంటరి రాజు, ఊట్ల అనిల్‌రెడ్డి, జనగామ కృష్ణ, ఆరిఫ్, ఖాజా,లల్లూ, ఇందారపు అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాని ఉపాధ్యాయులు పాఠశాలను నడిపించిన ఎంఇవో

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల పరిధిలోని రావులచెరువు కట్టవీధిలోని ప్రాథమిక పాఠశాలలో వ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోవటంతో సమాచారం తెలుసుకున్న ఎంఇవో దాసరి లక్ష్మి స్వయంగా పాఠవాలను తెరిపించి విద్యార్థులను తీసుకవచ్చి పాఠశాలను నడిపించిన సంఘటన మంగళవారం జరిగింది. రావుల చెరువుకట్ట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు శిక్షణలో వెళ్లగా మరొకరు పాఠశాలకు హాజరుకాలేదు, ఉదయం 9గంటలు దాటినను పాఠశాలకు తాళం తీయకపోవటంతో విషయం తెలుసుకుని ఎంఇవో లక్ష్మి వచ్చి పాఠశాల తాళం తెరిచి సీఆర్పీ ద్వార విద్యార్థులను తీసుకవచ్చి ఆమె స్వయంగా విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. కాగా పాఠశాలలో విద్యార్థుల హాజరుపట్టిక కూడ సక్రమంగా నిర్వహించటం లేదని దీనిపైన ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. కాగా తనకు కడుపునొప్పి జ్వరం కారణంగా పాఠశాలకు రావటానికి 15నిముషాలు ఆలస్యమైందని ఈ విషయం తాను హెచ్‌ఎం దృష్టికి తీసుకవచ్చానని కాని ఎంఇవో తాను పాఠశాలకు రాలేదని అనటం అవాస్తవమని పాఠశాల ఉపాధ్యాయుడు కిశోర్ తెలిపారు.



# పూలే జీవిత కళాప్రదర్శన కరపత్రం అవిష్కరణ



మంథని - ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి పూలే జీవితచరిత్రకు సంబంధించిన కళాప్రదర్శన ఈనెల 6 మంథనిలో నిర్వహించబడుతుందని దీనికి సంబంధించిన కళాప్రదర్శన నిర్వహించబడుతుందని దీనికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ప్రోగ్రాం కన్వీనర్ తగరం శంకర్‌లాల్, మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ఆధ్వర ్యంలో విడుదల చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని అలాంటి మహానీయుల జీవితాన్ని కళ్లకు కట్టినట్లు కళాప్రదర్శన ద్వార ప్రజలకు వివరించటానికి గాను జడ్పి చైర్మన్ పుట్ట మధు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కళాప్రదర్శనను ప్రతి ఒక్కరు తిలకించాలని వారు కోరారు. ఈనెల 6న స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 5గంటలకు కళాప్రదర్శన ప్రారంభమవుతుందని దీనిని నియోజకవర్గంలోని అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల టిఆర్‌ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, ముని ్సపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు పలువురు టిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన బార్ అసోషియేషన్



మంథని రూరల్ - ప్రభాతవార్త

వరంగల్ బార్‌అసోషియేషన్ సభ్యుడు న్యాయవాది మల్లారెడ్డి దారుణ హత్యకు నిరసనగా మంగళవారం మంథని కోర్టు బార్‌అసోషియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అద్యక్షుడు హరిబాబు, ప్రధానకార్యదర్శి చందుపట్ల రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత న్యాయవాదులపైన దాడులు, హత్యలు పెరిగాయని గత సంవత్సరం న్యాయవాద దంపతులు గట్టు వామన్‌రావు నాగమణిలను దారుణంగా హత్యచేయగా ఆ సంఘటన మరువకముందే ములుగు జిల్లాలో న్యాయవాది మల్లారెడ్డి ్డని హత్యచేయటం దారుణమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, కోశాధికారి బొట్ల ఆంజనేయులు, కార్యదర్శి విజయ్, సీనియర్ న్యాయవాదులు బాస్కర్‌రెడ్డి, లోకే రాధాకిషన్, వెంకట్రామ్‌రెడ్డి, న్యాయవాదులు ఆర్ల నాగరాజు, వసుందర్, సదన్, సుభాష్ పాల్గొన్నారు.

# పాఠశాలలు, వసతీగృహాల వసతులను పరిశీలించిన అధికారులు



మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ పాఠశాలలను అదేవిధంగా వసతీగృహాలలో ఉన్న వసతులను మంగళవారం స్పెషలాఫీసర్ మహ్మద్ మేరాజ్ మహామూద్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని హస్టళ్లలను పాఠశాలలను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంట సామాగ్రి బియ్యం, కొడిగుడ్లు, వంటసామాగ్రిని ఆయన పరిశీలించారు. సీజనల్ వ్యాదులు రాకుండా అని ్న ముందస్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ శారద, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ ఉన్నారు.

# న్యాయవాదుల హత్య కేసులను సిబిఐకి అప్పగించాలి

### న్యాయవాది మల్లారెడ్డి హత్యను ఖండించిన శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లాలో న్యాయవాది మల్లారెడ్డి దారుణ హత్యకు గురికావటం బాధాకరమని హత్యకు పాల్పడిన వారు ఎంతటి వారైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అదేవిధంగా రాష్ట్రంలో న్యాయవాదు హత్యల కేసును ప్రభుత్వం వెంటనే సిబిఐకి అప్పగించాలని ఎఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో న్యాయవాదు హత్యలు జరగటంతో న్యాయవాదుల్లో భయాందోళనలు నెలకొన్నాయని గత సంవత్సరం మంథని ప్రాంతంలో జరిగిన న్యాయవాదుల దంపతుల దారుణహత్యలకు పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించకపోవటంపైన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హన్మకొండకు చెందిన న్యాయవాది ములగండ్ల మల్లారెడ్డిని ములుగు మండలం పందికుంట స్టేజివద్ద అతికిరాతకంగా కత్తులతో దాడిచేసి చంపటం భాధాకరమని దీనివెనుక ఎంతటివారు ఉన్నను వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరం మంథనిలో జరిగి గటు ్ట వామన్‌రావు నాగమణి దంపతుల హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి ఉంటే మరో న్యాయవాది హత్య జరిగేది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం న్యాయవాదుల హత్యలపైన సీరియస్‌గా వ్యవహరించాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె విరమించం

## 9వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**
వీఆర్ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, పదోన్నతులపై ప్రభుత్వం ప్రకటించిన జీవోలు విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏ కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 9 రోజుకు చేరుకుంది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో వీఆర్ఏలు లేకపోవడంతో కదలికలు మొదలయ్యాయన్నారు. చిన్న ఉద్యోగులని చిన్న చూపు తగదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. ఈ సంధర్బంగా సమ్మెకు సంఘీభావం తెలిపిన పెద్దపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.దేవేందర్ బోజన విరామ సమయంలో వీఆర్ఏల సమ్మె శిబిరాన్ని సందర్శించి వీఆర్ఏల న్యాయమైన కోరికలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ విధ్యార్థి మోర్చా అధ్యక్షుడు బట్టు శ్రీధర్ సమ్మెకు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కందుకూరి బాపుదేవ్, కరీంనగర్ వీఆర్ఏ జిల్లా జేఏసీ చైర్మన్ నలువాల మల్లేశం, జనరల్ సెక్రటరీ కిన్నెర కొమురయ్య, జిల్లా జేఏసీ కన్వీనర్ పూరెల్ల మధు, డైరెక్ట్ రిక్రూట్ వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టిరవి, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, చందన, స్వాతి, మమత, శైలజ, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, గాండ్ల నవీన్, వెంకట్‌రెడ్డి, అందెరవి, రాజు, హరీష్, సురేష్,గోనెల సంపత్, రొడ్డ రమేశ్ తదితరులున్నారు.

---

# అర్హులైన వారందరికీ పింఛన్ మంజూరు చేయాలి

**రామడుగు, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలందరికీ పింఛన్ మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపుమేరకు పింఛన్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సంధర్బంగా పింఛన్లు రాని వృద్దుల, వితంతువుల, వికలాంగుల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, రోజులు బారంగా గడుస్తున్నాయని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెదిర అనుబంధ గ్రామ వెంకటగిరిలో భర్తను కోల్పోయిన మహిల పక్షపాతం వచ్చి గత 5 సంత్సరాలుగా కుర్చీకే పరిమితమై సమస్యలను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్లు మంజూరీ చేయాలని, లేని పక్షంలో అసెంబ్లీ



ముట్టడిస్తామని బిఎస్పీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ నలువాల జమున, మండల్ కన్వీనర్లు, ఆరెపల్లి వినోద్, సదుర్ల మల్లేశం, నాయకులు కాంపెల్లి రాజు, కుమ్మరి సంతోష్, మచ్చ సంపత్, కొంకటి శ్యామ్ కుమార్, నలువాల శ్రీనివాస్, నూనె సత్యం, లక్ష్మీనారాయణ, కొలపురి మహిపాల్ తదితరులున్నారు.

# భగవతిలో పింగళి వెంకయ్య జయంతి వేడుక




**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:**
ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 2 జెండా రూపకర్త పింగళి వెంకయ్య జన్మదిన వేడుకలను నగరంలోని భగవతి పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులు పింగళి వెంకయ్య వేషధారణలతో అలరింపజేశారు. పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి తదితరులున్నారు.

# అర్విన్ ట్రీ పాఠశాలలో ఘనంగా ఎల్లో డే వేడుకలు

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:**
నగరంలోని వాసుదేవ కాలనీలో గల అర్విన్ ట్రీ పాఠశాలలో ఎల్లో కాన్సెప్ట్ డేని మంగళవారం నిర్వహించారు. పాఠశాల పరిసరాలన్నింటినీ పసుపు వర్ణంలోని వస్తువులు, బొమ్మలు, బెలూన్లతో అలంకరించారు. విధ్యార్థులంతా పసుపురంగు దుస్తులతో మురిపించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణారావు, డైరెక్టర్ విజయలక్ష్మిలు మాట్లాడుతూ చిన్నారులకు పసుపు రంగు విశిష్టతను వివరించారు.చిన్నపిల్లలు ఆయా రంగుల నుంచే వారిలో దాగున్న సృజనాత్మక శక్తిని ఉపయోగిస్తారన్నారు. ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**రామగిరి-ప్రభాతవార్త**
మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన ముత్తె చంద్రమౌళి మంగళవారం ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన ముత్తె చంద్రమౌళి కాంగ్రెసన పార్టీలో చేరాగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మద్దెల భుమయ్య, ఎరుకల బాబు రావు,కండె పోశం, మండల అధ్యక్షులు, తదితర కాంగ్రెస్ నాయలున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధు చెక్కు పంపిణీ

**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి మండలంలోని పన్నూరు గ్రామానికి చెందిన లాబ్దిదారుకు కాంగ్రెస్ ఎంపిటీసీ చిందం మహేష్ ముఖ్యమంత్రి సహాయ నిధు చెక్కును మంగళవారం పంపిణీ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని పన్నూరు గ్రామానికి చెందిన దాసరి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలు గతంలో చేయించుకున్నారు. ఈ క్రమంలో అయన ఆర్థిక సహాయంను కోరుతూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ధరఖాస్తు చేసుకోగా వారు ముఖ్యమంత్రి సహాయ నిదుకి రెఫర్ చేయ్యగా ఆయనకు రూ.40 వేల విలువ గల చెక్కు మంజూరైందని, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో లాబ్దిదారుకు అందివ్వడం జరిగిందని గ్రామా కాంగ్రెస్ ఎంపిటీసీ చిందం మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మురళీకృష్ణ, శంకర్, తదితరులున్నారు.



# గుంజపడుగును కాశీపట్నం మండలంగా ప్రకటించాలి



**మంథని రూరల్ - ప్రభాతవార్త**
గుంజపడుగును (కాశీపట న్నం)మండలకేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మంథని మండలం గుంజపడుగు గ్రామంలో జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం 4వ రోజుకు చేరాయి. గ్రామంలోని బస్టాండ్‌లో నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో జేఏసి నాయకులు మాట్లాడుతూ గుంజపడుగును మండలంగా ప్రకటిస్తే చుటు ట పక్కల గ్రామాల వారికి అనువుగా ఉంటుందని దీనితో పరిపాలన మరింత సులభమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు బాగసా వ్యములు కావాలని వారు కోరారు. దీక్షలో కూర్చున్న వారిలో దండవేన బానేష్, దొడ్డిపట్ల శ్రీనివాస్, బండి మల్లేశ్, కాసిపేట అనిల్, మాటేటి సమ్మయ్య, విరావేన కిష్టయ్య, అరెల్లి కృష్ణ, సాదుల వెంకటి పాల్గొనగా వీరికి సర్పంచ్ కుంట రాజు, మాజీవైస్ ఎంపిపి ఊదరి శంకర్, ఎంపిటిసి ఊదరి లక్ష్మిలచ్చయ్య, మాజీ సర ్పంచ్ ఊదరి ఒదెలు, కండె రమేశ్, కాయితి శ్యామ్, రేగళ్ల రాము, ఆకుల సుగుణాకర్, పోగుల బాపు, బుర్ర శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

# పోస్టాఫీసు ద్వార జాతీయ జెండా పంపిణీ



**మంథని - ప్రభాతవార్త**
ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్‌ఘర్ తిరంగా ప్రచారంలో పోస్టాఫీసు ద్వార జాతీయ పతాకాలను పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తపాళా ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 7,50,000 జాతీయ పతాకాలు తెలంగాణాలోని 31 జిల్లాలో 6,214 తపాల కార్యాలయాలకు సరఫరా చేయబడుతునా ్నయని వీటిని ఆగస్టు 2వ తేదినుండి అమ్మకానికి అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి పోస్టాఫీసులో 30 అంగుళాల జాతీయ జెండాలు కేవలం రూ.25లకు అందుబాటులో ఉన్నాయన్నారు. హర్‌ఘర్ తిరంగ కార్యక్రమం ద్వార ప్రతి ఇంటిపైన ఆగస్టు 13 నుండి 15వరకు ఎగురవేయాలన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పరిశుధ్య పనులను పటిష్ఠంగా చేపట్టాలి

**రామగిరి-ప్రభాతవార్త**
ప్రసుత్తం వర్షాకాలంలో ప్రభిలే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్త చేస్తూ, పరిశుధ్య పనులను పటిష్ఠంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి మంథని డిఎల్‌పిఓ సురేష్ బాబు మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్, కల్వచర్ల గ్రామాల్లో పర్యటించిన వారు గ్రామాల్లో సర్పచులు పల్లె ప్రతిమ, గంట పద్మల ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రసుత్తం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధిక పేరుగుతాయని వీటి పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూనే, గ్రామాల్లో నెలకోన్న పరిశుధ్య పనులను పటిష్ఠంగా చేపట్టాలని ఆయా గ్రామాల సర్పచులకు, కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, గ్రామాల కార్యదర్శులు తదితరులున్నారు.



# దళితులను దగా చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

**-దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలి**
**-పోడు రైతులకు హక్కు కల్పించాలి**
**-సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు నాగరాజు**



కోనరావుపేట,ప్రభాతవార్త

టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ఎనిమిదేళ్లుగా దగా చేస్తునే ఉందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీపీఎం పార్టీ కమిటీ సభ్యులు ఎరవెల్లి నాగరాజు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని పోడు పోరాట దళిత మహిళలకు కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిమడ్లలో 30 ఏళ్లుగా దళితులు భూమి సాగు చేసుకోని పత్తి, మక్క, ఆరుతడి పంటలు సాగు చేసుకున్న, వారికి హక్కులను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించా రన్నారు. దళితుల పై అధికారులు దాడు చేయడం అనుమాను షమన్నారు. పోడు భూముల పై హక్కుల కల్పి స్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ దరఖాస్తులు తీసుకోని ఏళ్లు గడుస్తున్న పట్టించుకోవడం లేద న్నారు. అధికార పీఠం దక్కించుకునేందుకు దళితులకు మూడెకరాల భూమిని ఇస్తా నని హామీ ఇచ్చి మిదేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు ఈ ఊసే లేదన్నారు. దళితులు సాగు చేసు కుంటున్న భూమిలో ఫారెస్ట్ అధి కారులు ప్లాంటేషన్ చేయడం సరికా దన్నారు. భూమి లేని దళితులు మాత్రమే సాగు చేసుకుంటున్నారని, అధికారులు సానుకూలంగా స్పందించి, భూ హక్కు పత్రాలు జారీ చేయాలనీ కోరారు. లేని యెడల తమ పార్టీ ఆధ్వర్యంలో దళితులకు పోరుకు అండగా నిలుస్తా మన్నారు. జవ్వాజి విమల, లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్‌నాయక్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాధవేణి రాము, సందీప్, దిలీప్‌లు ఉన్నారు.

## మెరుగైన ఒప్పందంకు కృషి చేయాలని లక్ష్మారెడ్డి విన్నపం

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి సంస్థలోని కార్మికులకు 11వ వేతన ఒప్పందం తొందరగా రిగేలా చర్యలను తీసుకొని, మెరుగైన ఒప్పందం జరిగేలా చూడాలని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రల్హాద్ జోషిని బిఎంఎస్ కేంద్ర సభ్యుడు లక్ష్మారెడ్డి, తదితర కేంద్ర సంఘాల నాయకులు మంగళవారం కోరారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థలోని కార్మికుల 11వ వేజ్ బోర్డు ఒప్పందం తొందర జరిగేలా చూడలని అదే విధంగా ఒప్పందంలో మెరుగైనా వేతన ఒప్పందంను కుదిరేలా కోల్ ఇండియాను, అలాగే సింగరేణి యాజమాన్యంను అదేశించాలని ఆయన కోరారు. దీంతో కేంద్ర మంత్రి బొగ్గు శాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. అలాగే లక్ష్మారెడ్డి వేంట కేంద్ర కార్మిక సంఘాల నాయకులు ఏఐటియూసీ నుంచి ఆర్సి సింగ్, హెచ్ఎంస్ నుంచి నాథులాల్ పాండే, సిఐటియూ నుంచి రామానంద్, తదితరులున్నారని తెలిపారు.

## బిసి విద్యార్థి సంఘం అద్వర్యంలో వసతి గృహాల సందర్శన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



బిసి విద్యార్థి సంఘం అద్వర్యంలో పట్టణంలోని బిసి వసతి గృహాలను రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి సంద ర్శించారు.ఈ సంద ర్భంగా కంచర్ల రవి మాట్లా డుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కోవడం జరిగిం దన్నారు. వర్షాల పడే సమయంలో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యనికి గురవు తున్నారని విద్యార్థులకు నాణ్యమైన అహారం అందించడం లేదని అన్నారు.అధికారులు వసతి గృహాలను మద్యాహ్న భోజనం పరిశీలించారు.హస్టలో వండే అహారం పరిశిలించడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల ప్రకాష్,నరేష్, వంశీ,గణేష్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పుట్టల వద్దకు వెళ్లిన మహిళలు అనా వాయితీగా పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. తమ కుటుంబాన్ని చల్లంగా చూడాలని వేడుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగా వాతవారణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ వంగపల్లి సుమలత, సర్పంచ్‌లు కేతిరెడ్డి అరుణ, పోకల రేఖ, గున్నాల అరుణలు ఉన్నారు.

## సిఎం రిలిఫ్ పండ్ చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలోని 17వార్డులో సిఎం రిలిఫ్ పండ్ లబ్దిదారులకు చెక్కులను వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ మంగళవారం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రిలిప్ పండ్ నిరుపేదలకు వైద్యఖర్చులకు ఎంతో ఉపయెగపడుతుందని అన్నారు.గగులోత్ శిరీషాకు 20వేల500 చెక్కు , కోమాకుల లక్ష్మి 15వేలు,గంధం లక్ష్మికి 23వేల500, చెక్కు, బత్తుల శంకర్‌కు 29వేల 500,గొశికొండ రమ్య 31వేల రుపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజి కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు కమిటి సభ్యులు అంజనేయిలు,పంతం రవి, సింగం శరత్ తదితరులు పాల్గొన్నారు.

**22వార్డులో చెక్కుల పంపిణి**

పట్టణంలోని 22 వార్డులో సిఎం రిలిప్ పండ్ చెక్కులను లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ కల్లూరి లత అందజేశారు.మాన్య లావణ్య 60వేలు,బైరి బాగ్యలక్ష్మి 60వేలు, దివ్య 50వేలు,అనిల్ కుమార్ 29వేల 500,పవన్ 25వేల,నక్క రాజయ్య, భూమేష్ 27 వేల 500 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి మధు, వార్డు అధ్యక్షుడు పంగ మధు, మంచే మల్లయ్య, బాల్యాల శ్రీకాంత్,రాజయ్య, మునేశ్వర్ రాజన్న,కారంపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు సర్పంచ్ వినతి**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో మోడల్ గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ పోకల రేఖ కోరారు.మంగళవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్యను కలిసిన సర్పంచ్ పోకల రేఖ నిధుల మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రంథాలయం పక్కా భవనం లేక అరకోర వసతులతో కొనసాగుతుందన్నారు. పాఠకులకు, విద్యార్థులకు గ్రంథాలయంలో సరైన వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్నేళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయానికి పక్కా భవనం కోసం నిధులు మంజూరు చేసి, నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన చైర్మన్ శంకరయ్య నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, లైబ్రేరియన్ శంకరయ్య, టీఆర్ఎస్ నాయకులు పోకల సంతోష్‌లు ఉన్నారు.

## ఘనంగా నాగుల పంచమి పండుగ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో నాగుల పంచామి వేడుకలు పలు అలయలో ఘనంగా నిర్వహించారు. మంగళ వారం నాగుల పంచామి పండుగ సందర్భంగా జిడ్పి చైర్‌పర్సన్ నాల్యకొండ అరుణ సాయిబాబా దేవలయంలోని పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున శివాలయంలో పుట్టలో పాలు పోసి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయిబాబ అలయంలో,వార్డులలోని పుట్టల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున పాలు పోసి పూజలు నిర్వహించారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ బాట

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ బాట కార్యక్ర మాన్ని మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎండి.వాజీద్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ బాట కార్యక్రమంలో భాగంగా కమాన్‌పూర్ ఎస్సీ హాస్టల్‌ను పర్యటించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న సంక్షేమ హాస్టలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ అన్ని అరకొర వసతులేనని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలల కావస్తున్న ఇంత వరకు విద్యార్థులకు హాస్టల్స్‌లో కనీస వసతులు కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థుల సమస్యలపై విద్యాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ఆర్.సతీష్, వెంకటేష్, రాములు తదితరులున్నారు.

## వివేకానంద విద్యానికేతన్ ఆద్వర్యంలో 150 మీటర్ల జాతీయ జెండాతో తిరంగ్ ఉత్సవ్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 02, ప్రభాతవార్త :



జాతీయ జెండాతో విద్యార్థులు ఘనంగా తిరంగ్ ఉత్సవ్‌ను నిర్వహించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆద్వర్యంలో తిరంగ్ ఉత్సవ్ జెండా పండుగ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు 150 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. జాతీయ జెండాతో విద్యార్థుల కోలాహలం మద్య వెళ్ళడం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివేకానంద విద్యానికేతన్ ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జెండా రూపకర్త అయిన పింగళి వెంకయ్య జన్మదినం పురస్కరించుకుని, స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రదానమంత్రి, ముఖ్యమంత్రిల పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తమ్మనపెల్లి బుచ్చరావు, కేతిరెడ్డి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రబాతవార్త



జగిత్యాల పట్టణంలో నాగుల పంచమి మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.శ్రీ భక్త మార్కాండేయ దేవాలయంలో మహిళలు తయారుచేసిన నైవేద్యంతో పాటు,పాలు తీసుకోని రాగిచెట్టుకు ఉన్న నాగేంద్రుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్,చింతకింది రవిచందు,భోగ రాజు,గుండేటి స్వరాజ్య లక్ష్మి,బొద్దున రాజేష్,చెట్‌పల్లి గణేష్,కటుకం అమర్‌నాథ్,కొక్కుల రాజేష్,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కనుల పండువగా నాగులపంచమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే నాగులపంచమి వేడుకలను మంగళవారం కనుల పండవగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని గంగంపేట్ ఏరియాలోని మహదేవస్వామి ఆలయం, అయిలాపూర్‌రోడ్‌లోని పెద్దమ్మ ఆలయం, నక్కలగుట్ట ప్రాంతంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం, స్థానిక అన్నదమ్ములకు అక్కచెల్లెలు కండ్లు కడిగి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో...**

కోరుట్ల రూరల్ : మండలంలోని నాగులపేట్ గ్రామంలో నాగుల పంచమి సందర్భంగా నాగులమ్మ ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున బారులు తీరి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. కాగా ఆలయానికి వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకోగా, ఆలయ పక్షాన అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార యక్రమంలో అర్చకులు శంకర్‌వర్మ, ఫణీంద్రశర్మ, సునీల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : మండలంలోని కొత్తపేట్ గ్రామంలో నాగాలయం ఘనంగా నాగుల పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో రాయికల్ జడ్పీటీసీ సభ్యురాలు జాదవ్ అశ్విని పాల్గొని పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కాగా ఆలయ కమిటీ పక్షాన ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బత్తిని రాజేశం, తిరుపతి, వెకమ్మ, నర్సయ్య, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్, ఈఓ విక్రమ్, రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఏసుకొనిగుట్ట ప్రాంతంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆ వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవిప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. కాగా ఈవేడుకల్లో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలకు హాజరైన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కార్యదర్శి గుడ్ల మనోహర్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాధుల విధుల బహిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న మూలగుండ్ల మల్లారెడ్డిని సోమవారం భూపాల్‌నగర్ సమీపంలో దుండగులు దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన వారి వెంటనే గుర్తించి చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతంగా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొలుగూరి శ్రీపతిరావు, గోనె రాజేష్, సుతారి రాములు, సంధ్య, శ్రీనివాస్‌రావు, రమణామూర్తి, రమేష్, విజయసాయి, నర్సారెడ్డి, సదాశివ్, వినోద్, రాజేంద్రప్రసాద్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి - సీఐ ఇంద్రసేనారెడ్డి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



వాహన దారులు ట్రాఫిక్ నియమ, నిభంధనలు తప్పని సరిగా పాటించాలని సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో లారీ, ట్రాక్టర్, ఆటో యజమానులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భారీ వాహనాలు, లారీల వలన ప్రమాధం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరుగుతుందని, లారీ డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు. అధిక లోడ్ తో మధ్యం సేవించి, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవ్దని, అతి వేగంగా నడపడం వలన వాహనాన్ని అదుపు చేసే అవకాశం ఉండదన్నారు. వాహనాలను రహదారుల పక్కన నిలపడం వలన ప్రమాధాలు ఎక్కువగా జరుగు తున్నాయని, రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లో నూ నిలుప కూడదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వామనాలను ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమాని పై కేసు నమోదు చేస్తామని, వాహన ఫిట్నెస్, సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సరియైన సమయానికి క్రమబద్దీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్‌రావు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



వీఆర్ఏ జేఏసీ కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. కాగా దీక్ష శిబిరం వద్ద గల రోడ్లను ఊడుస్తు వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏ నాహెదాభాను మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేల్ అమలు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హులైన వారికి ప్రమోషన్లు వంటి డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ వీఆర్ఏ జేఏసీ చైర్మెన్ గొడిసెల గంగాధర్, కోచైర్మెన కనక లక్ష్మణ్, జిల్లా కోకన్వీనర్‌లు వీరయ్య, మురళి, సువర్ణ, పోచయ్య, మహేష్, శేఖర్, సుధీర్, సంపత్, హరీష్, స్వప్న, శ్యామ్‌కుమార్, గంగాధర్, సంజయ్, నరేందర్‌లు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో రామకృష్ణ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, ప్రభాతవార్త

శాతవాహన యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన 6వ సెమిస్టర్ డిగ్రీ



పరీక్ష ఫలితాల్లో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పట్టణానికి చెందిన పల్లికొండ పావని బీఎస్సీ మ్యాథ్స్‌లో, నేహా ఫిర్దౌస్ బీఎస్సీ ఎంపీసీఎస్, అంగరిదేవి సహస్ర బీఎస్సీ బీజెడ్‌సీ, వాసాల రచన బీఎస్సీ ఎంపీసీఎస్, కొత్తూరి మనీషా బీకాంలో జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్యగౌడ్, ఆకుల రాజేష్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

## మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి

రాయికల్, ప్రభాతవార్త

ప్రజాభిప్రాయం మేరకు, పాలనా సౌలభ్య కొరకు ఒడ్డెలింగాపూర్ మండలంతో పాటూ అల్లీపూర్ గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలోని రంగపేట్, నాగునురు, లచ్చక్కపేట్ గ్రామాలను కలుపుతూ అల్లీపూర్‌ను 12గ్రామాలతో కూడిన నూతనంగా మండలంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రతి గ్రామగ్రామాన గౌడ సోదరులు, దళిత బహుజన కులాలందరినీ కలుపుకుని ఘనంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సంపునూరి మల్లేశం గౌడ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గీత కార్మిక సంఘాలన్నీ జయంతి వేడుకలను ఆగస్టు 18వ తేదీన ప్రతి పల్లెలో ఘనంగా నిర్వహించాలని కోరారు. సర్వాయి పాపన్న విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పి జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ గీతబంధు ప్రకటించి, గీత కార్పోరేషన్ ద్వారా 5 వలే కోట్ల రూపాయలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగం శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి గుడాల రాజేశ్ గౌడ్, కర్బూజ తిరుపతి, గనగాని సత్తన్న, గోపగాని సారయ్య, కోల లక్ష్మణ్, మ్యాడగోని బుచ్చయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రాపతి గోపిగౌడ్ తదితరులున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం మే, జూన్, జులై 2022లో నిర్వహించిన డిగ్రీ 6 వ సెమిస్టర్ రెగ్యులర్, 1,2,3,4,5,6 సెమిస్టర్‌ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేసినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వరప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.శాతవాహన.ఎసీ. ఇన్‌లో పరీక్ష ఫలితాలు చూసుకోవచ్చని మూల్యాంకనం చేయడం జరిగిందని, కేవలం 30 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేశామని వెల్లడించారు. డిగ్రీ 6వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాల్లో వివిధ కోర్సులకు సంబంధించిన ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే.. బిఏలో 35 శాతం, బికాంలో 42 శాతం, బిఎస్సీలో 52శాతం, బిబిఏ 69 శాతం, బిఏఎల్ 13 శాతం ఉత్తీర్ణులైనారు. మొత్తంగా ఉత్తీర్ణత 47 శాతంగా ఉందని పేర్కొన్నారు. ఆగస్టు 8వరకు రివాల్యుయేషన్, రీకౌంటింగ్‌కు విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ తెలిపారు.

## గురుకుల పాఠశాల సందర్శన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపు మేరకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నియోజకవరగ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లోని మైనార్టీ గురుకుల పాఠశాల, పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రిన్సిపాల్‌తో మాట్లాడి విద్యార్థులకు అందించే ఆహార మెనూ, వంటగదులు, హాస్టల్‌కు సంబంధించిన రూలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిజ్వాన్‌పాషా, అంజిరెడ్డి, పోతు శేఖర్, నరేష్, లక్ష్మణ్, గంగాధర్, సత్యం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య బీమా తప్పనిసరి

మేడిపల్లి, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య బీమా తప్పనిసరిగా చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్, రీజినల్ మేనేజర్ గంగాదర్‌లు అన్నారు. మండలంలోని కమ్మరిపేట్ గ్రామానికి చెందిన జిల్లా రాజేందర్ అనే వ్యక్తి ఈ నెల 19న రోడు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా రాజేందర్ మేడిపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ప్రమాదబీమాను కలిగి ఉన్నాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులు జిల్లా సరితాకు రూ. 20లక్షల బీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు చిట్ల సనత్, కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు పిట్టల లక్ష్మీరాజరెడ్డి, చెక్కపల్లి అరుణరఘు, ఎంపీటీసీ అర్జున్ తితరులు పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త

వేములవాడ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మాజీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డిల చొరువతో నలుగురు లబ్దిదారులకు మంజూరైన సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావులు మంగళవారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన అశి ్వనికి రూ. 22వేలు, రాధకు రూ. 20వేలు, ప్రతాప్‌కు రూ. 60వేలు, రాజేందర్‌కు రూ. 32వేల 5వందల మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్‌రెడ్డి, గంగాధర్, వేణుగోపాల్, దేవరాజం, శ్రీరాములు, శంకర్, రవి, శేఖర్, కిరణ , మహేష్, రాజ్‌కుమార్ ప్రసాద్, రమేష్, శంకర్, నాగరాజ్, గంగు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎస్సైకి సన్మానం

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వీర్నపల్లి మండల ఎస్సైగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన గూడ అపూర్వరెడ్డిని మంగళవారం భాజపా నాయకులు కలిశారు. ఆమెకు పుష్ప గుచ్ఛన్ని అందించి శాలువతో సత్కరించారు. మండలంలో శాంతి భధ్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, జిల్లా నాయకులు పీర్యా, రమేష్, మండల నాయకులు ప్రకాష్, అంజి, గోవర్ధన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు

### -నోట్‌బుక్స్ పంపిణి చేసిన ఎంపిటిసి సామల లక్ష్మణ్

కొడిమ్యాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ అద్యక్షులు మెనేని స్వర్ణలత - రాజ నర్సి ంగరావు పుట్టిన రోజును పురస్క రించుకుని సుమారు 200 మంది విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నులను మంగళవారం ఎంపిపి చేతులమీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆద్వర్యంలో ఎంపిపి స్వర్ణలత-రాజనర్సి ంగరావు లకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి పాఠశాల తరుపున చేసిన ఎంపిటిసి సామల లక్ష్మణ్‌కు ఎంపిపి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎంపిటిసి సామల లక్ష్మణ్ కో అప్షన్ సభ్యులు నసీరుద్దిన్, చెప్యాల ఎంపిటిసి మల్లారెడ్డి గౌరవపూర్ ఎంపిటిసి మరియా, నల్గోండ ఎంపిటిసి సిందుజ, తిప్పాయిపల్లి సర్పంచ్మ్యాకల లత-మల్లేశం, వార్డు సభ్యులుదీకొండ శేఖర్, టిఆర్ఎస్ నాయకులు చొక్కాల సాయికుమార్, గన్‌రాజ్, అజయ్ రెడ్డి, శ్రావణ్, రాకేష్, డానియల్, అఖిల్, చరణ్, వినోద్, సంతోష్, ప్రధానోపాధ్యాయులు నాంపెల్లి మల్లేశం, ఉపాధ్యాయులు మన్మదరెడ్డి, నరేందర్ రెడ్డి, విజయ శకుంతల, ఉమ, తిరుపతి, పాల్గోన్నారు.

## ఉప కేంద్రం ఎదుట రైతులు ఆందోళన

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వీర్నపల్లి మండల కేంద్రంలోని విద్యుత్తు ఉప కేంద్రం వద్ద రైతులు మంగళవారం ఆందో ళనకు దిగారు. వ్యవ సాయానికి కరెంటు సరఫరాలో అంత రాయం కలుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెస్ అధికారులు రావాలంటూ నినాదాలు చేశారు. ఇతర గ్రామాలకు సరఫరాను ఆపి వీర్నపల్లికి మాత్రమే కరెంటు ఇవ్వలని నినదించారు. ఫీడర్‌లను ఆపి వేసి ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామంటూ అధికారులు చరవాణీలో చెప్పడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాజిరెడ్డి, పీసీ ప్రశాంత్‌గౌడ్, లైన్‌మెన్ రమేష్, సెస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలి

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వసతి గృహాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేకాధికారి జ్యోతి అన్నారు. వీర్నపల్లి మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టళ్లను ఎమ్మార్వో తఫజుల్‌హుస్సే న్, ఎంపీడీవో భారతితో కలిసి పరిశీలించారు. విద్యార్థుల ద్వారా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, నిత్యవసర సరకులను పరిశీలించి వంట మనుషులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలపై ఉపాధ్యాయులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కిన్నెర నీలిమ, ప్రిన్సి పల్ విశ్వనాథం, మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వర్సెస్ ఉప సర్పంచ్ !

### పలు పంచాయతీల్లో చెక్కు పవర్ కీచులాట

### కొన్ని పంచాయితీల్లో నిధులున్న సాగని పనులు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని పలు పంచాయతీల్లో సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు మధ్య సయోధ్య కుదరక నిధులున్నా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను ఉప సర్పంచ్‌లకు జాయింట్ చేయటం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గ్రామల్లో సాగే పనులకు చెల్లించే బిల్లు విషయంలో చెక్‌లపై ఉపసర్పంచ్‌లు సంతకాలు పెట్టకపోవటంతో సర్పంచ్‌లకు ఒత్తిడి పెరిగి పంచాయతీల పరువు బజారున పడుతోంది. పెగడపల్లి మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా నంచర్ల, బతికపల్లి, లింగాపూర్ గ్రామ పంచాయతీలు మినహా మిగిలిన అన్ని గ్రామ పంచాయతీలలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ఉన్నారు. దాదాపు కొన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల పొరపాట్లు జరిగితే తాము బాధ్యత వహించాల్సి ఉటుందని సర్పంచ్‌లు బాధ్యతను పెంచిందని అందువల్ల పంచాయతీ నిధులను వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉండగా సర్పంచ్ ఉప సర్పంచ్‌ల మధ్య వివాదం వల్ల పంచాయతీ కార్యదర్శులు నలిగిపోవాల్సి వస్తోందని వారు ఉన్నత అధికారుల ముందు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ఉప సర్పంచ్‌ల మధ్య కీచులాట వల్ల మండలంలో పరువు పోతుందని, అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని సర్పంచ్‌లు వాపోతున్నారు. ఎక్కడైతే ఈ సమస్య నెలకొందో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సమావేశపరచి సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని మండల ప్రజలు ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు. ఏది ఏమైన సర్పంచ్ ఉప సర్పంచ్‌ల మధ్య జరుగుతున్న వివాదాలు మండలంలో చర్చనీయాంగా మారిందని చెప్పవచ్చు.

## రైస్‌మిల్లర్ల యాజమాన్యంతో సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ అంబటి రజిత రైస్‌మిల్లర్ల యాజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు సిఎమ్ ఆర్‌పై సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి మిల్లింగ్ చేసి పంపవల్సి న బియ్యం విషయంలో సంబందిత మిల్లు యజమాన్యాలకు టార్గెట్‌లను విధిస్తూ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించినప్రకారం రైస్‌మిల్లర్లు బియ్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వేముల శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, రైస్‌మిల్లర్ల యాజమాన్యం నర్సి ంగరావు, మహేష్, మాదూరిశ్రీనివాస్, కాసం శ్రీనివాస్, నలుమాచు కాశినాథం, తదితరులు పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలోని ఇళ్లలో తిరుగుతూ లార్వను గుర్తించారు. ప్రజలకు అవగాహన కల్పించి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ్, ఏఎన్ఎం సుజాత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## రాశిగుట్టతండాలో ఆర్థిక అక్ష్యరాస్యత

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వీర్నపల్లి మండలం భూక్యతండాలోని రాశిగుట్టతండాలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనులకు బ్యాంకు సేవలు, రుణాలపై అవగాహన కల్పించారు. ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలంగాణ బ్యాంకు మేనేజర్ ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి తిరుపతి, తెరాస మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాంనాయక్, బాదవత్ రవి, రమేష్, నీతు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

వీర్నపల్లి, ప్రభాతవార్తః



విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొలి మెట్టు శిక్షణ తరగతులను తనిఖీ చేశారు. మౌళిక గణిత సామర్థ్యాలపై శిక్షణ తరగతులు జరుగుతున్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దూస రఘుపతి, జిల్లా జెండర్ ఈక్విటీ కో ఆర్డినేటర్ పద్మజ, నోడల్ అధికారి రవి, పూర్ణచందర్, అరవింద్, బాలకిషన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి ఫించన్ ఇవ్వాలి

### - చొప్పదండి బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జీ మంద రవీందర్

కొడిమ్యాల ప్రబాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపుమేరకు పింఛన్ పోరు లో భాగంగా కొడిమ్యాల బిఎస్‌పి మండల కమిటి ఆద్వర్యంలోమండల ఎంపిడిఒ కార్యలయం ముందు దర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమానికి చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ అడ్వకేట్ మందరవీందర్ హజరై మాట్లాడుతూ మండలంలో చాలామంది ఫించన్లకు అర్హులైనవారు ఉన్నారని, గతంలో అనేకమార్లు దరఖాస్తు చేసిన నిరుపేదలు ఉన్నారని కాని నేటికి కూడా వారికి ఫించన్ ఇవ్వడంలోఈరాష్ఠం ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వృద్దాప్య,వితంతు,వికలాంగ, బీడి కార్మికులందరికి ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఎస్పీ పార్టీ ఆద్వర్యంలోఆందోళనలు మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెంట మల్లేశం, బెక్కంమధు, ఎడపల్లి శేఖర్, ఎనగంటి ప్రదీప్, బండపల్లి శంకర్, తాండ్ర శేఖర్, సైదల హృతిక్,తదితరులు పాల్గోన్నారు.

# ఎస్సారార్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- కాస్ట్ అకౌంటింగ్ శాతవాహన్ చాప్టర్ ప్రారంభించిన నవీన్ మిట్టల్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కాస్ట్ అకౌంటింగ్ శాతవాహన చాప్టర్ ప్రారంభోత్సవంతో ఎస్ఆర్ఆర్ కళాశాల విధ్యార్థులతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలోని కళాశాల విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాలలో వాణిజ్య రంగంలో ప్రతిష్టాత్మకమైన సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సంస్థ యొక్క శాతవాహన చాప్టర్‌ని కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ , ఐసిఎంఏఐ సంస్థ జాతీయ అధ్యక్షుడు అయ్యర్ పి.రాజు సంయుక్తంగా ప్రారంభించారు. ఐసిఎంఏఐతో కళాశాల విద్యాశాఖకు గతంలో కుదరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ చాప్టర్‌ని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ కాస్ట్ అకౌంటింగ్ శాతవాహన చాప్టర్ ప్రారంభోత్సవంతో ఎస్ఆర్ఆర్ కళాశాల విధ్యార్థులతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలోని కళాశాల విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ విధంగా కళాశాల విద్యతో వృత్తిపరమైన కాస్ట్ అకౌంటెంట్‌లను తయారు చేసే జాతీయ సంస్థ అవగాహన ఒప్పందం





కుదర్చుకోవడం ద్వారా విధ్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ ఆధారిత వాణిజ్య రంగంలో రాబోయే లక్షల ఉద్యోగాలను అందిపుచ్చుకోవడానికి ఈ శాతవాహన చాప్టర్ గ్రామీణ విధ్యార్థులకు శిక్షణనివ్వడానికి అందుబాటులో ఉంటుందన్నారు. కళాశాలలో బికాం, సిఎ కోర్సులతో సియంఏ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ కోర్సుని అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఎస్సారార్ కళాశాల చరిత్రలో నేటి రోజు మైలురాయి లాంటిదని, ఇటీవలే కళాశాల స్వయం ప్రతిపత్తి సాధించినందుకు ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం, విధ్యార్థులను ఆయన అభినందించారు. కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, ఐసిఎంఏ జాతీయ అధ్యక్షుడు అయ్యర్ పి.రాజు, ఐసిఎంఏఐ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు ఏవిఎస్ఎన్ మూర్తి, కళాశాల విద్యాశాక అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ టి.చారి, శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వర ప్రసాద్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ టి.శ్రీలక్ష్మి, తెలంగాణ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి డాక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# రామగుండంలో శాంతిభద్రతల సమస్యల కానుందా?

**- సిపి నేటి నుంచి సెలవుల్లో... కరీంనగర్ సిపి సత్యనారాయణకు ఛార్జి ?**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల అవినీతిపై జరుగుతున్న బాధితుల ఆందోళన చిలికి గాలివనగా మారనుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతుంది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల న్యాయమైన పోరాటానికి దాదాపు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించారు. బాధితులకు న్యాయం చేయడానికి ర్యాలీలు, దిష్టిబొమ్మల దగ్ధం, ప్రతికా విలేకరుల సమావేశాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఇవన్ని మొదటి దశలో విజయవంతంగా జరిగాయి. ఇప్పుడు దీక్ష శిబిరాల దశకు చేరుకుంది. అయితే మంగళవారం నాడు భాజాపా గోదావరిఖని చౌరస్తాలో దీక్ష వహించాలన్న నాయకులు దీక్షలు జరగలేదు. సదరు దీక్ష శిబిరాలకు పోలీసులు రంగ ప్రవేశం చేసి భాజాపా నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో భాజాపా నాయకుడు మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ బయటకు రాకుండా ఆయనను గృహ నిర్బంధం చేశారు. ఒక్క భాజాపా నాయకులే కాకుండా మరో ప్రత్యర్థి రాజకీయ పార్టీల నాయకులు కూడా దీక్ష శిబిరాలకే పరిమితం కాకుండా ధర్నాలు, రాస్తారోకో లాంటి ఉద్యమాల నిర్వహణ కోసం వ్యూహ రచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన బాధ్యులను టార్గెట్ చేశారు. ఒక జిల్లా అధికార పార్టీ అధ్యక్షులు, ఒక ఎమ్మెల్యే స్థాయి నాయకునిపై ఏ నాయకుడు కూడా ఆరోపణలు ఆశామాషి విషయం కాదు. అయినా ప్రతిపక్ష నాయకులందరూ ఎమ్మెల్యే బాధ్యత వహించాలని, అమాయక




నిరుద్యోగులకు న్యాయం జరగాలని కోరుతున్నారు. ఇక్కడ ఉన్న అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే చందర్‌కు ప్రత్యేకంగా సంబంధం ఎవరు అనకముందు అధికార పార్టీ తరుపున నాయకులు చందర్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఇక్కడుగు ముందుకు వేశారు. ఏది ఏమైనా ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చింది అయితే వాస్తవం. ఈ వివాదం ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చిన వారికి ఎంత తొందరగా డబ్బులు వాపసు ఇస్తే సమస్య అంత తొందరగా సద్దు మణుగుతుంది.

**బాధితుల ఫిర్యాదులు స్వీకరించాలి**

**- రాష్ట్ర పోలీస్ బాస్ ఆదేశాలు ?**

రాష్ట్ర పోలీస్ బాస్ కూడా ఫిర్యాదులు ఎవరూ ఇచ్చినా తీసుకొని దర్యాప్తు చేయమని ఆదేశించినట్లు తెలిసింది. పోలీసులు చట్టపరమైన చర్యలు, అదీ కూడా నిష్పక్షపాతంగా ఉండాలని బాధితులు, ప్రజలు, రాజకీయ నాయకులు కూడా అదే కోరుతున్నారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం చేయాలని పరిశీలకులు భావిస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి

**- అదనపు వైద్యాధికారి పావని**



**చందుర్తి, ప్రభాతవార్త :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లోని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు వైద్యాధికారి పావని అన్నారు. చందుర్తి ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం వైదా ్యధికారిని మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటిముందు వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. తద్వారా దోమలు వృద్ధి చెంది విషజ ్వరాలు మలేరియా, డెంగ్యూ జ్వరం వచ్చే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచు కోవాలని, మళ్లీ కరోనా విజృంభన నేపథ్యంలో బూస్టర్ డోస్ తీసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా మాస్కు ధరించాలన్నారు. జ్వరం, దగ్గు, తలనొప్పి ఇతర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. గ్రామాల్లోని విష జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**- 1.4 కిలోల గంజాయి స్వాధీనం**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. తాజ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ (33) అను వ్యక్తి బొమ్మకల్ బైపాస్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్నారని పక్కా సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద 1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రూరల్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సిఐ తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో నాగ, గరుడ పంచమి పూజలు

**- పుట్టల్లో పాలుపోసి పరవశించిన మహిళలు - భక్తులతో పోటెత్తిన పలు ఆలయాలు**



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** నాగ గరుడ పంచమి సంధర్భంగా మంగళవారం పలు ఆలయాలు, పుట్టలు గల ప్రాంతాలు భక్తులతో పోటెత్తాయి. ఆధ్యాత్మిక భావంతో పరవశించిన మహిళలు ఆలయాలతో పాటు పుట్టల వద్దకు వెళ్లి పాలు పోశారు. పసుపు కుంకుమలు, వెండి చెవులు, కన్నులు, ముక్కు, నోటి ప్రతిమలు, గోధుమ పిండి, నెయ్యియ కలిపిన నైవేద్యాలు, నువ్వుల పిడిసెలు, కోడిగ్రుడ్లు, నారికేళాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పుట్ట మట్టిని బంగారంగా స్వీకరించి తిలకధారణ చేసుకున్నారు. నాగేంద్రుడు, సుబ్రహ్మణ్యస్వామి గల ఆలయాల్లో, గరుడాళ్వార్ సన్నిదుల్లో క్షీరాభిషేకాలు అర్చనలు చేసి జ్యోతులు వెలిగించారు. ఉపవాసాలు పాటిస్తూ పసుపు కుంకుమల వాయినాలుగా పంచుకుంటున్నారు. జిల్లా కోర్టు సమీపంలోగల పుట్టలో ఉదయం నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. యజ్ఞవరాహస్వామి ఆలయంలోని సప్తపద అనంత నాగేంద్ర స్వామి, గరుడాళ్వార్ ప్రత్యేక అభిషేక, అర్చనలు, అలంకారాలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ ట్రస్టు ఉపకులపతి శ్రీబాష్యం వరప్రసాద్ పాల్గొన్నారు. చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంలో నాగేంద్రస్వామి విగ్రహానికి భక్తులు అభిషేక అర్చనలు చేశారు. కోతిరాంపూర్, గిద్దె పెరుమాళ్ల ఆలయంలో ప్రాచీన పుట్టవద్ద భక్తులు పాలు పోశారు. భగత్‌నగర్ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో గల పుట్టలో భక్తులు పాలుపోశారు. నాగేంద్రునికి అభిషేకాలు చేశారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన అధికారులు

**మానకొండూర్,ప్రభాతవార్త :** మానకొండూర్ మండలంలోని రంగపేట-పోచంపల్లి గ్రామ ఆదర్శ పాఠశాలలో సోమవారం సాయంత్రం హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం మండగల తహసీల్దార్ లక్ష్మారెడ్డి, జెడ్పిటీసీ శేఖర్ గౌడ్, ఎంపీడీఓ దివ్య దర్శన్‌రావు, పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు,ప్రజా ప్రతినిధులు ముందుగా ఆదర్శ పాఠశాల, బాలికల హాస్టల్ లో నిల్వచేసిన బియ్యాన్ని తనిఖీ చేపట్టారు. పాఠశాలలోని విద్యార్థులు ఎందుకు అస్వస్థతకు గురైనారని పాఠశాల ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. పురుగుల అన్నం తినడం వల్ల కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనీ, వారికి వైద్య పరీక్షలు కూడా చేపించామని ప్రిన్సిపాల్ తెలిపారు. బాలికల వసతి గృహంలో విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ లక్ష్మారెడ్డి హెచ్చరించారు. హాస్టల్లోని విద్యార్థులను తమ సొంత పిల్లలుగా బాగోగులను చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు అధికారులు సూచించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే, అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని జడ్పిటీసీ శేఖర్ గౌడ్ అగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ లోని వైద్య సిబ్బంది విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపణ వినిపిస్తున్నాయని, ప్రవర్తనను మార్చుకోవాలని శేఖర్‌గౌడ్ వైద్య సిబ్బందికి తెలిపారు. అన్నంలో తెల్ల పురుగులు రాకుండా వంట నిర్వాహకులు బియ్యాన్ని పలుమార్లు శుభ్రపరిచి విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల, హాస్టల్లోని నిల్వ చేసిన పురుగుల బియ్యాన్ని తొలగించి నూతన బియ్యాన్ని పాఠశాల, హాస్టల్ కు అందజేస్తామని తహసీల్దార్ లక్ష్మారెడ్డి తెలిపారు. బాలికల హాస్టల్లో ని బాత్రూంలను విద్యార్థులకు ఇబ్బంది లేకుండా శుభ్రపరచాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మధుసూదనాచారి, సివిల్ సప్లై అధికారి అమరుద్దీన్, మండల టీఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, నెల్లి మురళి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం సంపత్, శ్యామ్‌సన్‌లు ఉన్నారు.



# చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం : డిఈఓ మాధవి

**రామగిరి-ప్రభాతవార్త:** చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా విద్యాఇకారి మాధవి మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబంకు చెందిన విద్యార్థులకు సామాజిక సేవలో భాగంగా చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొడ్డు వినయ్ కుమార్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదినం సందర్బంగా ) ముందుగా విద్యార్థులతో కలిసి రాజిరెడ్డితో కేక్ కట్ చేయించిన వారు జిల్లా విద్యాధికారి మాధవి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్‌బుక్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాను అందిస్తుందని మరో పక్క ఇలా



అనేక సేవ సంస్థల వారు మానవతా దృక్పథంతో ముందుకచ్చి ఇలా అనేక కార్యక్రమాలు చేప్పట్టడం ఆనందనీయమని అన్నారు.



**బియ్యం పంపిణీ:** అనతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదినం సందర్బంగా కల్వచర్ల గ్రామంలోని నిరుపేద కొందరు కుటంబ సభ్యులకు బియ్యంను చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బొడ్డు వినయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ వేర్వురు కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గంట పద్మ, మండల విద్యాధికారి సంపత్ రావు, ప్రధానోపాద్యాయులు వనజ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సంపత్ రెడ్డి, నాగెల్లి సాంబయ్య, బుద్దె ఉదయ్, తిరుపతి, శ్రీకాంత్ రావు, శ్రీనివాస్ రావు, తదితరులున్నారు.






# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**- రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్‌పై ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత మనందరి బాధ్యతని, రోడ్డు ప్రమాదాల రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పెద్దపల్లి ఇన్‌ఛార్జి డిసిపి అఖిల్ మహాజన్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజులు, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల సందర్భంగా అన్నారు. రహాదారి భద్రత వారోత్సవాల సందర్భంగా పెద్దపల్లి, గోదావరిఖని, ఎన్టీపీసీ ఏరియాల్లో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సైన్స్‌పై అవగాహన కల్పించారు. పెద్దపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో ట్రినిటీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్, ఎన్టీపీసీలోని జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులకు రామగుండం సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు, గోదావరిఖని ఆర్‌సిఓఎ క్లబ్ రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం ట్రాఫిక్ ఎసిపి బాలరాజు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు, ట్రాఫిక్, సివిల్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలకు భద్రతేది..?

**- అటవీ ప్రాంతంలో నిల్వ చేసిన మొక్కలు ధ్వంసం**

**- వ్యక్తులను గుర్తించని అధికారులు - పట్టించుకోని అధికారులు**

**- చర్యలకు మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరిత హారం కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి నీరుగారిపోతుంది. కోట్లు వెచ్చించి ప్రభుత్వం ప్రతి ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమం చేపట్టిన అధికారుల, పాలకుల నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో సాధ్యం కావడం లేదు. ఫారెస్ట్ అధికారులు ప్లాంటేషన్ పనుల కోసం తీసుకవచ్చిన మొక్కలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన, ఇప్పటి వరకు వారిని గుర్తించకపోవడానికి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తుంది. కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని దాదాపు 10 హెక్టార్లలో హరిత హారంలో భాగంగా 2 వేల మొక్కలను నాటేందుకు ఫారెస్ట్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వెయ్యిలు వెచ్చించి చింత, వేప, మద్ది, సోయా మొక్కలను నాటేందుకు తీసుకవచ్చి నిల్వ చేశారు. తెల్లవారే సరికి గుర్తు


(ఫైల్ ఫోటో)

తెలియని వ్యక్తులు మొక్కలన్నింటిని ధ్వంసం చేశారు. ఈ సంఘటన చోటు చేసుకోని ఐదు రోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు వారిని అధికారులు గుర్తించలేదు. అదేవిధంగా శివంగాళపల్లి గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న 5 హెక్టార్ల అటవీ భూమిలో అధికారులు ప్లాంటేషన్ మొక్కలు తీసుకవచ్చారు. నిల్వ చేసిన మొక్కలకు గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మంది పిచికారి చేశారు. ఆ మొక్కలు కాస్త గడ్డిమందు పిచికారి చేయడంతో మాడిపోయాయి. లక్షలు ఖర్చు చేసి మొక్కలు తీసుకవస్తే వాటిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ ప్రాంతంలోకి వెళ్లి వంట చెరుకు కోసం వెళ్లి ఇంటికి తీసుకవస్తే, వారి పై కేసులు పెట్టి హడావిడి చేసే అధికారులు వేల మొక్కలను ధ్వంసం చేసిన ఎలాంటి చర్యలు ఉపక్రమించకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించడంతో పాటు హరిత హారం మొక్కలకు భద్రత కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.


(ఫైల్ ఫోటో)

# స్కిల్ మాస్టర్ మ్యాగ్జైన్ అవిష్కరించిన జిల్లా ఎస్పి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** మాస్టర్ మైండ్ రుపోందించిన స్కిల్ మాస్టర్ మ్యాగ్జైన్‌ను జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పిల్లల మానసిక వికసానికి సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజు, ఇంచార్జి రమేష్ పాల్గొన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాలపై నిజాయితీ ఉంటే సిబిఐ విచారణ జరిపించాలి

**- ఎమ్మెల్యే చందర్ నిజాయితీపై కెటిఆర్ ప్రకటన చేయాలని డిమాండ్**

**- కోరుకంటి చందర్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**

**- కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా తెరాసా అధ్యక్షులు కోరుకంటి చందర్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆయన ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల స్క్యాంపై ఎలాంటి సంబంధం లేదని సిబిఐ విచారణలో తేలాలని, కాంగ్రెస్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అభిప్రాయ పడ్డారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధికార పార్టీకి ఒక జిల్లా కమిటీ అధ్యక్షులని, ఈ విషయంలో పార్టీ అధిష్టానం చొరవ తీసుకోవాలని, అందులో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రి కెటిఆర్ చొరవ తీసుకొని వెంటనే చందర్‌పై సిబిఐ విచారణ జరిపించి కెటిఆర్ నిజాయితీ కూడా ప్రజల్లో ప్రదర్శించుకోవాలని రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం వార్త విలేఖరితో మాట్లాడారు. ఒక ఎమ్మెల్యే స్థాయిలో, అధికార తెరాసా పార్టీకి ఒక జిల్లా అధ్యక్షుని బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రముఖ నాయకుడితోపాటు ఆ పార్టీ కార్పొరేటర్లపైన, టిఆర్ఎస్ జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులపై ఇంత విచ్చలవిడిగా ఆరోపణలు అవి కూడా కాంట్రాక్టు కార్మికుల నియామకంను పర్మినెంట్ ఉద్యోగమని అమాయక నిరుద్యోగులను మోసగించే స్థాయికి టిఆర్ఎస్ నాయకులు దిగజారడాన్ని పార్టీ నాయకత్వం ఎలా సహించి ఊరుకుంటున్నారని ప్రజలు బహిరంగంగా అసహించుకున్న పార్టీ పట్టించుకోవడం లేదని రాజ్‌ఠాకూర్ పార్టీని ఘాటుగా ప్రశ్నించారు. ఒక నియోజక వర్గంలోని ఎమ్మెల్యే అండదండలతో వందలాది మంది యువకులను మోసం చేసినట్లు అనేక మంది బహిరంగంగా ప్రకటిస్తుంటే అధికార పార్టీ టిఆర్ఎస్ ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తుందని ఆయన పార్టీ నాయకత్వాన్ని నిలదీశారు. ఏది ఏమైనా ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో మోసపోయిన అమాయక నిరుద్యోగులకు వారి డబ్బులు వారికి చెల్లించి వారికి న్యాయం చేసేందుకు టిఆర్ఎస్ పార్టీ తగిన చర్యలు చేపట్టాలని రాజ్‌ఠాకూర్ పార్టీ నాయకత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాగే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి అమాయక కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కరెంట్ కోసం రోడ్డెక్కిన కర్షకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని బదనకల్ గ్రామంలో వ్యవసాయానికి కరెంటు సరిపోవడం లేదని ఎనిమిది గంటల కరెంటు ఇస్తున్నా ఎన్నిసార్లు ట్రిప్ అవుతుందో తెలియని పరిస్థితి ఉందని ముందే రైతుల కూలీల కొరతతో నాట్లు వేసుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడి నాట్లు వేయడానికి సిద్ధపడితే కనీసం నాటుకు సిద్దం చేసిన మడులు నీరు లేక ఆరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రానా స్ఫర్మర్ పై అధిక లోడు పడడంతో ఫ్యూజ్ వైరు కొట్టేస్తుందని కనీసం ఫ్యూజ్ వేయడానికి కూడా సెస్ సిబ్బంది సమయానికి స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రైతులమే ట్రాన్సా ఫర్మర్‌పైకి ఎక్కి ఫ్యూజ్ వైర్లు వేసుకోవాల్సి వస్తుందని అదే క్రమంలో గత మూడు రోజుల క్రితం ఓ రైతు ప్రమాదానికి గురయ్యాడని రైతులు ఆరోపించారు. ఎన్నో రోజులుగా ఈ సమస్యతో బాధపడుతున్నామని తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డుపైకి ధర్నాకు కూరో్చవాల్సి వచ్చిందని అధికారులు తక్షణమే స్పందించి సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సెస్ ఏఈ మహేష్ ను వివరణ కోరగా సమస్య మా దృష్టికి రాగానే కెపాసిటీ ఎక్కువ గల ట్రాన్సా ఫర్మర్ అమర్చామని రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కరెడ్ల రమేష్‌రెడ్డి, చింతాకుల ప్రశాంత్, చల్ల మల్లారెడ్డి, చింతాకుల స్వామి, చల్ల శ్రీకర్, బుచ్చెల్లి నవీన్, తదితరులు పాల్గొనగా వారికి ఆ గ్రామ ఉపసర్పంచ్ కస్తూరి కార్తీక్‌రెడ్డి, రైతులకు మద్దతు తెలిపారు.



# కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసమే ఛలో హైదరాబాద్

**- సిటిఐయు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

షెడ్యూల్డ్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను సవరించి అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలను అమలు చేయాలని మరియు ఇతర డిమాండ్లతో సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 3న చేపట్టబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం టెక్స్‌టైల్ పార్కులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐఊటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తేదీన ఛలో హైదరాబాద్-ఇందిరాపార్ ్క వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసత్వలోకి నెట్టే విధంగా పెట్టుబడిదారులకు, యజమానులకు అనుకూలంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను సవరించాలని, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బీడీ కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల జీవోలను పునరుద్దరించి బీడీకార్మికులందరికీ జీవన భృతిని అందించాలని, హమాలీ, ట్రాన్స్‌పోర్టు, రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పేర్లను వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసి వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం జరగకుండా అరికట్టాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలనే డిమాండ్‌లతో ఆగస్టు 3వ తేదీన వేలాది మందితో పెద్ద ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు సుందరయ్య పార్కు నుండి ఇందిరాపార్కు వరకు వేలాది మంది కార్మికులతో ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్మిక వర్గాల సమస్యలను పెద్ద ఎత్తున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా చేపట్టిన ఛలో హైదరాబాద్ కార య్రక్రమంలో టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్కు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, నాయకులు జెల్ల సదానందం, అక్కల శ్రీనివాస్, ఆడెపు శుభశేఖర్, రంగయ్య, వేణు, ఆంజనేయులు, రాజు, శ్రీను, రాజేశం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ మండల అధ్యక్షునికి ఘన సన్మానం

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :*

ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వంగల రవీందర్‌ను రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొండ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్, పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సేవ చేసేందుకు పాలకవర్గంతో ఎల్లవేళలా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండాపురం బాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సింగారం దేవరాజ్, తడకల దేవరాజ్, దొనుకుల రామచంద్రం, పెద్దూరి కిష్టయ్య, మాలోతు బాల్ నాయక్, ముత్యాల శేఖర్‌రెడ్డి, సిరిపురం రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి భూమి కేటాయింపు

**- పట్టా కాగితాలు అప్పగించిన మండల తహసీల్దార్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కేటాయించిన భూమి పట్టా కాగితాలు ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డిలకు తంగళపల్లి మండల తహసీల్దార్ పిట్టల సదానందం అప్పగించారు. ఈ సందర్భంగా ఫ్యాక్ ్స చైర్మన్ బండి దేవదాస్ మాట్ ్లడుతూ సిరిసిల్ల ఫ్యాక్స్ పరిధిలో గల తంగళపల్లి మండల కేంద్రంలో ఫ్యాక్స్ భవన నిర్మాణం, గోదాములు నిర్మించదలచి అట్టి నిర్మాణానికి స్థలం కావాలని మంత్రి కేటిఆర్‌ను కోరగానే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కు స్థలం కేటాయించమని ఆదేశించినందున కలెక్టర్ తంగళపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 96లో 20 గుంటల భూమి కేటాయిస్తూ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 96లో 20 గుంటల భూమి హద్దులు నిర్వహించి పాలకవర్గానికి అప్పగించగా, ఆ భూమికి సంబంధించి పట్టా కాగితాలు తహసీల్దార్ పిట్ ్టల సదానందం ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డిలకు అందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతుల తరపున మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం నాడు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి



సందర్భంగా పాఠశాల విద్యార్థులకు త్రివర్ణ పతాకం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడగుతూ స్వాతంత్ర్య సమరయోధులను జ్ఞపికి తెచ్చుకోవడం, మరిచిపోకుండా ఉండడం అనేది ఎంతో ముఖ్యమని అలాగే భారతదేశంలో గౌరవించే జాతీయ జెండా రూపకర్త, తెగులు వారు కావడం గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు సునీల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల పంచమి వేడుకలు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్రంగి మండల కేంద్రంలోని గండి వెంకటేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం తదితర ఆలయాల్లో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే ఆయా ఆలయాల వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజు గండి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న నాగదేవత విగ్రహం వద్ద గల పుట్టలో మహిళలు పాలు పోయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా రుద్రంగి మండల కేంద్రంతో పాటు చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్య, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ తదితరులు మహిళలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని చేపట్టే దీక్షను భగ్నం చేసిన పోలీసులు

**- పిడుగు క్రిష్ణ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని చేపట్టే దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఆయనను దీక్ష శిబిరం వద్దనే పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కాగా శాంతియుతంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన దీక్షను భగ్నం చేయడం పట్ల అంతర్గాం బిజెపి మండల శాఖ అధ్యక్షులు మాడ నారాయణ రెడ్డి, కొదుపు పాక పవన్, బోడకుంట సుభాష్, మగ్గిడి సాగర్, తీగుట్ల నవీన్, ఆదిములం నరేష్, బండి మహేష్‌లు ఖండించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరుతో మోసపోయిన అమాయక యువత నుంచి వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలని, వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సిబిఐ చేత ఎంక్వైరీ చేయించాలని డిమాండ్ చేస్తూ దీక్షకు పూనుకోగా అరెస్ట్ చేయించడం ఎమ్మెల్యే చేతగాని తనానికి నిదర్శనంగా వారు వి వ ం ర్శ ి ం చా ౦ ు .



## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంతో పాటు మండేపల్లి నాగుల ఎల్లమ్మ ఆలయంలో, పలు గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు పురస్కరించుకుని మండలంలోని మహిళలు, యువతలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగ దేవతకు పసుపు, కుంకుమార్చనలు గావించి పూలు, పండ్లు, పాలు, ధాన్యాలు నైవేద్యంగా అర్పించి మనసులోని కోరికలను తీర్చాలని నాగదేవతలను వేడుకున్నారు. పాడి, పశువులతో పాటు వ్యవసాయంలో అధిక లాభాలు గడించాలని మహిళలు, యువతులు నవ వస్త్రాలతో నాగదేవతలను అలంకరించి పుట్టలో పాలు పోశారు. మహిళలందరూ భక్తి శ్రద్దలతో నాగదేవతలను దర్శించుకున్నారు. హిందూ సంప్రదాయానికి ప్రతీక నాగుల పంచమి అన్నారు.



## నాగుల చవితిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

నాగుల చవితి పర్వదినం సందర్భంగా ఎంపీపీ పడగల మానస తంగళపల్లి మండల కేంద్రంలోని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూ జలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మ ండల ప్రజ లందరూ సుఖ, సంతోషాలు, ఆ యురారోగ్యాలతో ఉండి నాగదేవత చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆ నాగదేవతను వేడుకున్నారు.



# విద్యార్థుల చేయూతనందించిన మల్లాపూర్ కెడిసిసి బ్యాంక్

### -ఋణ మంజూరి పత్రాలు అందజేసిన తహసీల్దార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కెడిసిసి) పలువురు విద్యార్థుల ఉననత చదువుల కొరకు తమ తోడ్పాటునందించి బాసటగా నిలిచింది. వివరాళ్ళోకి వెళితే...మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన రైతుల కుమారులు డిగ్రీ చదవును పూర్తి చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆమెరికా, యుకె వెళ్ళాలనే తపన, ఆకాంక్షను తన తమ తల్లిదండ్రుల ద్వారా సదరు బ్యాంక్ ఆధికారుల దృష్టికి తీసుకెళ్ళగా...తక్షణమే స్పందించిన బ్యాంక్ అధికారులు రైతులకు గల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళగా వారి సూచనలతో సకాలంలో ఋణాలు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన రైతులను ఆదుకోవడానికి తమ సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, ఇందుకు గాను ఉన్నతాధికారుల సహాకారం, ప్రోత్సాహం మరువలేనిదన్నారు. విద్యార్థుల ఉన్నత చదవులు విషయంలో మావంతు తోడ్పాటు అందించినందుకు తృప్తిగా ఉందన్నారు. ఋణం పొందిన విద్యార్థులు వంగ సాయికిరణ్ తండ్రి శేఖర్(మొగిలిపేట్), ఎనడ్ల రాజశేఖర్ తండ్రి లింగారెడ్డి (మొగిలిపేట), యేలేటి సురేష్ తండ్రి లక్ష్మారెడ్డి (దాంరాజ్‌పల్లి)కి చెందిన వారు. కాగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కెడిసిసి బ్యాంక్ యాజమాన్యానికి, సీఈఒ ఎన్.సత్యనారాయణకు, చైర్మెన్ కొండూరి రవీంధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీంధర్, మొగిలిపేట గ్రామ సర్పంచ్ వనతడుపుల నాగరాజు, బ్యాంక్ మేనేజర్ ప్రవీన్‌కుమార్, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ గంగాధర్, ఆది కారి శ్రీనివాస్, సిబ్బంది దేవరాజు, వినాయక్, రవి, పాల్గొన్నారు.



## పెన్షన్, రేషన్ కార్డుల పోరుపై బిఎస్పి ఉద్యమం

### -బిఎస్పి జిల్లా ఇంచార్జి లింబాద్రి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

జిల్లాలో 55సం.లు పైబడిన వారికి పెన్షన్, రేషన్‌కార్డులు, పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటిదాకా ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధాకరమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి పుప్పాల లింబాద్రి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రేపటి నుండి బిఎస్పి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అర్హులైన వృద్ధులకు, వితంతువులకు ఇప్పటిదాకా పెన్షన్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారాని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గుజ్జరి ప్రకాష్, కోలా రాములు, బత్తుల లక్ష్మన్, గోరుమంతుల ప్రభాకర్, ఆరె గణేష్, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరంకు విశేష స్పందన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయ క్యాంప్ హాల్‌లో ఉచిత నేత్ర వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ మాట్లాడుతూ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి శిబిరం జరిగిందని ఇందులో సుమారు 300కి పైగా మంది ఉచిత కంటి చికిత్సను సద్వినియోగం చేసుకున్నారాని తెలిపారు. కాగా 30మందిని ఆపరేషన్ నిమిత్తం కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్‌కు పంపించినట్లు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరానికి 4సార్లు క ంటి శిబిరం, 2సార్లు గుండె చికిత్స, వివిధ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్, కోట గంగాజీవన్, దొంతుల ఆంజనేయులు, ఇల్లెందుల వెంకటేష్, కోటగిరి తిరుమల చారి,జోగ జగదీశ్వర్, దొంతుల పవన్, చెర్లపల్లి అరుణ్‌దీప్‌గౌడ్, ముత్యాల ఆనంద్‌రెడ్డి, ముక్క మృత్యు ంజయ్, నాంపల్లి పెద్ద శ్రీనివాస్, గంగాధర్, పాల్గొన్నారు.



## విఆర్వో వ్యవస్థ రద్దు చేయడం శోచనీయం

### -టిజెఎస్ జిల్లా కార్యదర్శి శంకర్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

విఆర్వో వ్యవస్థ రద్దు చేయడం శోచనీయమని తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలోని టిజెఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గతంలో విఆర్వోలు గ్రామస్థాయిలో భూముల వివరాలు , రైతు వారిగా రికార్డు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ప్రధాన భూమిక పోషించే వారాని గుర్తు చేశారు. అవినీతి సాకుతో వారిని తొలగించడం అవివేకమని, అవినీతి నిర్మూలనకు కఠిన చట్టాలు ఉన్నప్పటికి వాటిని అమలు చేయకుండా ప్రభుత్వం తన అసమర్థత కప్పిపుచ్చుకునేందుకే విఆర్వో వ్యవస్థ రద్దు చేస్తుందని విమర్శించారు. తల్లిలాంటి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి వారిని గెంటెయడం శోచనీయమన్నారు. ఇప్పటికే గ్రామాలలో నెలకొన్న భూ భూ సమస్యల వల్ల ప్రజలు సతమతమవుతుంటే ప్రభుత్వం మిన్నకుండుట విచారకరమన్నారు. ప్రభుత్వ విభాగాలో ్ల పేరుకుపోయిన అవినీతి నిర్మూనలకు కఠిన చట్టాలు ఉన్నప్పటికి వాటిని అమలు చేయకుండా ఉన్న వ్యవస్థను రద్దు చేసి నూతన రెవెన్యూ వ్యవస్థను నెలకొల్పలనుకోవడం సత్ఫలితాలను ఇవ్వదని గ్రామాల్లో ప్రజలకు ఏ మాత్రం అసౌకర్యం కల్పించిన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు కంతి రమేష్, మాజీ ఎంపిటిసి గూడ రాజరెడ్డి, రైతు నాయకులు పత్తిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యువనాయకులు పాల్గొన్నారు.



## బిఎస్పి జాతీయ అధ్యక్షురాలితో సమావేశానికై తరలివెళ్ళిన బిఎస్పి జిల్లా ఇంచార్జి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీన్‌కుమార్ నాయకత్వంలో బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మయావతిని కలిసేందుకు రాష్ట్రంలోని బిఎస్పి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటిలతో కలిసి జిల్లా ఇంచార్జి పుప్పాల లింబాద్రి మంగళవారం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా పార్టీని బలోపేతం చేయాలో చర్చించడానికి వెళ్తున్నట్లు తెలిపారు.



## న్యాయవాదిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



హన్మండకొండకు చెందిన న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డిపై దాడి చేసి అత్యంత కిరాతకంగా హత్య చేసిన హంతకుల్ని కఠినంగా శిక్షించాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మంథనిలో వామన్‌రావు దంపతుల హత్యఘటన మరువకముందే మరో దుర్ఘటన చోటు చేసుకోవడం దారుణమని, ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా ఏ న్యాయవాది కూడా వకాల్తా పుచ్చుకోకుండా నిందితుల తరుపున వాదించకుండా అన్ని బార్ అసోసియేషన్‌లు సమిష్టి తీర్మానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి హంతకుల నేరాల్ని ఆధారాలతో ఋజువు చేసి వారికి కోర్టులో కఠిన శిక్షలు అమలు చేసేలా పోలీసులు కృషి చేసినప్పుడే ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కావని తెలిపారు.

## సమస్యలు పరిష్కారించాలని రోడ్లు ఊడ్చి విఆర్ఎల నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్ఎ ఐక ్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇ బ్రహీంపట్నం,



మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 8రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు.. కాగా మంగళవారం చీపుర్లతో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఏసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పురె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల విఆర్ఎలు పాల్గొన్నారు.

**మద్దతు తెలిపిన కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు సుజిత్‌రావు...**

సమస్యలు పరిష్కారించాలని సమ్మె చేస్తున్న విఆర్ఎలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు మద్దతు తెలుపుతూ మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎలకు న్యాయబద్ధంగా పే స్కేల్ వర్తింపజేయాలని, అర్హత కల్గిన వారికి, 55సం.లు పై బడిన వారికి వారసత్వ ఉద్యోగాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు ఖుతుబోద్దిన్, నారాయణ, కోన రాకేష్, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సేవలు అందిస్తున్న డా.శరణ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలో 8సం.ల క్రితం ఆరోగ్య సేవల అందించిన డా.శరణ్ ఎండి.ఫిజిషియన్ నేడు మెట్‌పల్లి ప్రాంతానికి వచ్చి సాయిశ్రీనివాస హాస్పిటల్‌లో పలువురికి ఎలాంటి రుసుము లేకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలువురికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.శరణ్ మాట్లాడుతూ పట్టణ వాసులతో ఉన్న సంబంధాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సం క్షేమ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

# కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు..

● ఎమ్మెల్యే జోగురామన్న



ఆదిలాబాద్, ప్రభాతవార్త

దేశ ప్రజానికానికి అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన కేంద్ర ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో ప్రజలకు చేసిందేమి లేదని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ నుంచి రణదీవేనగర్‌కు వెళ్లే మార్గంలో కోటి 20లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనను మంగళవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణ ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేసేలా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం నుండే నిధులు వస్తున్నాయని చెబుతున్న బీజేపీ నేతలు కేవలం అసత్యాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అలాల్ అజయ్, ఆశ్రాఫ్‌లతో పాటు వార్డు స్థానిక కౌన్సిలర్లు మాదవి, మంగళ రామేశ్వర్, కోవా రవి, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ పాల్గొన్నారు.



## నాగేశ్వర ఆలయంలో జడ్పీ చైర్మన్ దంపతులు పూజలు

ఉట్నూర్, ప్రభాతవార్త

ఉట్నూర్‌లోని నాగేశ్వరాలయంలో నాగుల పంచమి సందర్భంగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి సందర్భంగా జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవ వైవిధ్య మేనేజ్‌మెంట్ కమిటీ మర్సుకోల తిరుపతి దంపతులు పాల్గొన్నారు.

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు ఆదివాసీ గూడాలలో నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. నాగుల చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పుట్టలలో పాలు పోసి ఘనంగా పూజలు చేశారు. ఈసందర్భంగా శివాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడుతున్నాయి. మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లోని పుట్టల దగ్గర భక్తులు పూజలు చేశారు. సంప్రదాయం ప్రకారం చవితి ఉత్సవాలు చేసుకునేందుకు జనం ఆసక్తి కనబర్చారు. తెల్లవారు జాము నుంచే ప్రజలు పుట్టల దగ్గర బారులు తీరారు.

తలమడుగు, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సాంప్రదాయబద్ధంగా నాగుల పంచమి వేడుకలను గ్రామస్తులు జరుపుకున్నారు. దగ్గరలో ఉన్న పుట్టల్లో పలు పోసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మొక్కలు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ రైతుబంధు డైరెక్టర్ కటిపెల్లి సునితారెడ్డి ఈ పూజల్లో పాల్గొన్నారు.



## డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

నేరడిగొండ, ప్రభాతవార్త



మండలంలోని లకంపూర్ గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇచ్చోడ మండలం దాబా నుంచి రాంపూర్ గ్రామానికి ద్విచక్రవాహనాపై ఇద్దరు వ్యక్తులు వెళ్తున్నారు. లకంపూర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వీరు ఇచ్చోడ మండలంలోని దాబా గ్రామానికి చెందిన వారు గుర్తించారు. వీరు ఇచ్చోడ మండలం దాబా నుంచి రాంపూర్ గ్రామానికి వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈమేరకు పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## పుస్తకాలు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త

యధా సంకర మెమోరియల్ ఫెడరేషన్ హైదరాబాద్ ట్రస్ట్ చైర్మన్ సింగిశెట్టి బాబు (న్యాయవాది) ఆధ్వర్యంలో జడ్పీఎస్ఎస్ సరస్వతీనగర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సంవత్సరానికి సరిపడా లాంగ్ నోటుబుక్స్, పెన్నుల సెట్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సింగిశెట్టి బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా కిట్టును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జీవన్‌కుమార్, సమీర్ శ్రీనివాస్, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బావిలో పడి రెండు ఎడ్లు మృతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త



తలమడుగు మండలంలోని సాయి లింగి గ్రామంలో రైతు తన పొలంలో పురుగుల మందు పిచికారి చేయడానికి ఓపెన్ బావిలో నీళ్లు తీయడానికి మంగళవారం వెళ్లాడు. రెండు ఎడ్లు, ఎడ్లబండితో సహా బావిలో పడి మునిగిపోయాయని రైతు హరిపెల్లి రాజేశ్వర్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి దూద్‌రాం రాథోడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. రెండు ఎడ్లు మృతి చెందినట్టు తెలిపారు. ఈసందర్భంగా మండల వైద్యుడు దూద్‌రాం రాథోడ్ మాట్లాడుతూ లింగి గ్రామానికి చెందిన పెల్లి రాజేశ్వర్ తన పొలంలో పురుగుల మందు పిచికారి చేయడానికి బావిలో దగ్గరికి వెళ్లగా రెండు ఎడ్లు, ఎండ్లబండి బావిలో పడిపోయింది. మృతి చెందిన ఎడ్ల విలువ రూ.1.20లక్షలు ఉంటుందని తెలిపారు. వారిని ప్రభుత్వం ఏదైనా ఆదుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఎడ్లను, ఎండ్లబండిని బయటకు తీశారు.



పుస్తకాలను అందజేస్తున్న కాడే స్వామి

## పుస్తకాలను పంపిణీ చేసిన కాడే స్వామి

ఆదిలాబాద్,ప్రభాతవార్త

తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను మంగళవారం రూ.10వేలు విలువ గల నోటుబుక్స్, పెనుస్నులు, పెన్సిల్‌లను బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తలమడుగు స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పిల్లలకు నోటుబుక్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేపటి భవిష్యత్ ఈ రోజాటి విద్యలోనే ఉందని, విద్యార్థులందరూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మా పాఠశాలలో పెట్టినందుకు ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణకు ధన్యవాదాఉలు తెలియజేశారు. నోటు బుక్స్ పంపిణీ కార్యక్రమంలో కాడే స్వామి ఆయనతో పాటు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, జడ్పీఎస్‌హెచ్ శ్యామ్‌సుందర్, ఎఎంసీ చైర్మన్ నిధుల గంగన్న, పనేందర్, శ్రీనివాస్, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమేందర్, శ్రీను, భూమన్న పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలి

★ జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్‌లో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారు పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించారు. మొదటగా రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ కె శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు బృందంతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్,మెన్ అండ్ విమెన్ విశ్రాంతి గదులను, రికార్డు రూమ్, కోర్టు డ్యూటీ అధికారి, పోలీసు స్టేషన్‌లో పూర్తి అయిన కేసుల దస్త్రాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ డీఎస్పీ డి. ఉమేందర్, రెండవ పట్టణ సీఐ కె శ్రీధరన, సీసీ దుర్గం శ్రీనివాస్, ఎస్సైలు విష్ణు ప్రకాష్, కె.విఠల్, ఎం. ఊశన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

# నిలిచిన తపాల సేవలు..

**నిర్మల్ వార్త**

### * పింఛన్ల కోసం ఎదురుచూపులు

ముధోల్, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లోని ఉపతపాల కార్యాలయానికి గత రెండు రోజుల నుండి తాళం వేసి ఉంది. మంగలవారం ఆసరా పింఛన్ల కోసం వెళ్లిన వద్దులు, వితంతువులకు ఇబ్బందులు తప్ప లేదు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి కూలీలకు డబ్బులు పంపిణి నిలచిపోయింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే ఉత్తరాల బట్వాడా సైతం నిలిచిపోవడంతో ప్రజల ఆందోళనకు గురవుతన్నారు. ప్రధాన కార్యాలయం రెండు రోజుల పాటు పనిచేయక పోవడం వల్ల ఇబ్బందులు తప్పవడం లేదని స్థానికులు వాపోతున్నారు. తపాల కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో సిబ్బంది సైతం బయట నిరిక్షిస్తు కన్పించారు. ఉత్తరాల బట్వాడకు సంబంధించి వివిధ ప్రాంతాల నుండి బస్సులో వచ్చిన ఫార్సెల్లు ఎక్కడ ఉంచాలో తెలియక ఆందోళనకు గురి అవుతున్నారు. అడ్వాన్స్ సప్లమెంటరి పరీక్షల పేపర్లు పోలీస్ బందోబస్తు మధ్య పరీక్ష కేంద్రం నుండి తపాలా కార్యాలయానికి తీసు కొచ్చారు. పేర్ తీసుకొచ్చిన సిబ్బంది సైతం కార్యాలయం ముందే నిరక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితిని సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇన్‌చార్జి అధికారిగా నియమించగా కార్యాలయా తాళం చెవి లేక సిబ్బందితో కలిసి నిరిక్షించారు. దీంతో తపాలా సేవలకు అంతరాయం కలిగింది. స్థానిక సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్‌తో పాటు ఎంపిటిసి సభ్యుడు భూమేష్ తపాలా కార్యాలయానికి తాళం వేసి ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



నిలిచిపోయిన ఉత్తరాల బట్వాడా



తపాలా కార్యాలయం ఎదుట నిరిక్షిస్తున్న తపాలా సిబ్బంది

## బీసి గురుకుల పాఠశాలను సందర్శించిన ఎస్ఐ

ముధోల్, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ముధోల్‌లోని మహాత్మ జ్యోతిబాపులే రెసిడెన్సియల్ స్కూల్‌ను మంగళవారం రోజుల ముధోల్ ఎస్ఐ తిరుపతి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ముధోల్‌లో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు కొత్త వస్త్రాలు ధరించి గ్రామాల సమీపంలో గల పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తమ సోదరుల కళ్లను పాలతో కడిగగి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. గ్రామాల్లోని ఆలయాల్లో నాగు పంచమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్థానిక పురాత ఆలయమైన శ్రీ జఠశంకర ఆలయంలో శ్రీ పశుపతినాథ్ శివాలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులు తరలివచ్చారు.

## రాష్ట్ర కార్యవర్గంలో భైంసా వాసికి చోటు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో భైంసా పట్టణానికి చెందిన బెజ్జంకి రవికి చోటు దక్కింది. రాష్ట్ర రెండో కార్యవర్గ సమావేశాల్లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మధన్మోహన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రవిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవి కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

జైనూర్,ప్రభాతవార్త

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆత్రం సక్కు ,జడ్పి చైర్‌పర్సన్‌లు కృషిచేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాలలు అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని భూసిమెట్ట గ్రామంలో ఉన్న రెసిడెన్సియల్ పాఠశాలలో కుర్చిలు, బెంచిలు అందించారు. ఈ సందర్భంగా ఇటివల ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాఠశాలను సందర్శించగా పాఠశాలలో బెంజిలు, కుర్చిల కొరత ఉందని, పాఠశాల నిర్వాహకులు ఎమ్మెల్యేకు తెలిపారని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆదేశాల మేరకు పాఠశాలలో బెంచిలు, కుర్చిలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మెస్రం అంబాజిరావు, జాడి రవీందర్, భూసిమెట్ట, రాసిమెట్ట, పంగిడి, గౌరి సర్పంచ్‌లు సిడాం భీంరావు, మొతుబాయి, మాధవర్‌రావు, ఆత్రం జాలింషావు, గ్రామస్థులు, నాయకులు ఉన్నారు.



## సహకార జూనియర్ కళాశాలలో హరితహారం

లక్ష్మణచందా, ప్రభాతవార్త



లక్ష్మణచందా మండలంలోని సహకార జూనియర్ కళాశాలలో మరియు శ్రీ వేణు గోపాల డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో పీవోలు విద్యార్థుల ద్వారా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహిపాల్, పీఓలు శ్రీనివాస్, రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణి చేసిన మంత్రి అల్లోల

లక్ష్మణచందా, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం కళ్యాణలక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కవితరెడ్డి, మండల ఇంచార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, ఎంపిపి అద్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఒస రాజేశ్వర్, నిల్మల్ జిల్లా తెరాస కార్యదర్శి అద్వల రమేష్, మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి , ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మండల నాయకులు పాల్గొన్నారు.



## వికలాంగురాలికి వీల్ చైర్ అందజేయడం అభినందనీయం

### * వార్డు కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పుట్టిన రోజును పురస్కరించుకుని సోమవారం కాపువాడ యూత్ ఆధ్వర్యంలో తమ సేవాభావాన్ని చాటుకున్నారు. పట్టణంలోని వార్డు నెం.6 కాపువాడకు చెందిన వికలాంగురాలు అయిన ఆషియా అనే అమ్మాయికి కాపువాడ యూత్ ఆధ్వర్యంలో ఆ వార్డు కౌన్సిలర్ పిర్సింగుల జై చందర్,యూత్ చేతుల మీదుగా వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్ మాట్లాడుతూ జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుపై ఉన్న అభిమానంతో ఆయన పుట్టిన సందర్భంగా తమ వార్డు యూత్ ఆధ్వర్యంలో వికలాంగురాలికి ట్రై సైకిల్ అందించి తమ వంతుగా చేయూత అందించడం అభినందనీయమని అన్నారు.



# ఆహారం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థినిలు

### - పాఠశాలను సందర్శించిన డీఈఓ అశోక్



సిర్పూర్(టి),ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని పలువురు విద్యార్థినులు ఆహారం వికటించి అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఉదయం ఆర్‌బిఎస్‌కె డాక్టర్ సుధారాణి పలువురు విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థినులను సిర్పూర్(టి) సామాజిక ఆసుపత్రికి తరించారు. ఈ విషయమై వైద్యాధికారిని నవతను సంప్రదించగా ఫుట్ ఫాయిజన్ మరియు సీజనల్ వ్యాధులతో పాటు తాగునీరు విద్యార్థులకు ఆహారం జీర్ణం కాకపోవడం వల్లనే అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాధికారి అశోక్ కస్తూర్బా పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిన అడిగి తెలుసుకున్నారు.

మంచిర్యాల వార్త

## దళిత బంధును సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో దళిత బంధు ద్వారా మంజూరైన వాహనాన్ని ఎమ్మెల్యే లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండలంలోని ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారుడు హన్మంతు, తదితరులు పాల్గొన్నారు. ల

# ఎన్నాళ్లో వేచిన ఉదయం... నెరవేరిన దశబ్దాల కల..!

● 665 గిరిజన కుటుంబాల్లో సింగరేణి వెలుగులు ● ఎట్టకేలకు 309 మంది బదిలీ వర్కర్లకు నియామక పత్రాలు అందజేత
● సీఅండ్ఎండి చొరవతో గిరిజన బ్యాక్‌లాక్ ఉద్యోగాల భర్తీ : సింగరేణి డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాంనాయక్ ● పట్టుదలతో ఫలించిన పంతులానాయక్ కృషి

**ప్రభాతవార్త, బ్యూరో ఉమ్మడి ఆదిలాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణిలోని గిరిజన బ్యాక్‌లాక్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ ఎట్టకేలకు భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది. మొదటి దశలో 309 మంది బదిలీ వర్కర్లకు గోదావరిఖనిలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాంనాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

### 665 గిరిజన బదిలీ వర్కర్ల ప్రస్తావన..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నాదేండ్ల మనోహర్‌తో ఒక కమిటిని ఏర్పాటు చేసింది. ఆ కమిటి సింగరేణి ప్రాంతాల్లో పర్యటించి భూ నిర్వాసితులకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించాలని మరియు సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు సింగరేణిలో 6శాతం గిరిజన ఉద్యోగులు ఉండాల్సి ఉండగా కేవలం 4.9 శాతం మాత్రమే ఉన్నారని 6శాతం ఉద్యోగాల భర్తీ జరగాలంటే 665 ఉద్యోగాలను గిరిజనులచే భర్తీ చేసినట్లయితే 6శాతం పూర్తి అవుతుందని ఆ నివేదికను యాజమాన్యానికి కమిటి సూచనలు చేయడం జరిగింది. దీంతో యాజమాన్యం 29-05-2013 నాడు బోర్డు కమిటి భేటిలో 665 బదిలీ వర్కర్ల ఉద్యోగాలను గిరిజనులే భర్తీ చేయాలని మరియు భూనిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం కల్పించాలని బోర్డు మీటింగ్‌లో సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. తదానంతరం2014 సంవత్సరంలో 175 బదిలీ వర్కర్ల ఉద్యోగాలను గిరిజనులచే భర్తీ చేయాలని యాజమాన్యం ప్రకటించింది. అనంతరం రాష్ట్ర విభజన ప్రక్రియ జరగడంతో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో తిరిగి మళ్లీ గిరిజన బ్యాక్‌లాక్ 665 ఉద్యోగాల భర్తీ చేయాలని సింగరేణి యాజమాన్యం రీ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. కొంత మంది కోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియ నిలిచిపోయింది.



### ఫాదర్ ఆఫ్ 665...



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అప్పటి అధ్యక్షులు ధారావత్ పంతులా నాయక్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, చీఫ్‌లైజనింగ్ ఆఫీసర్ బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామయ్య వీరి కృషి అనిర్వచితం. 665 గిరిజన బదిలీ వర్కర్ల ఉద్యోగాలు భర్తీ జరుగుతున్నాయంటే వీరు పడ్డ శ్రమ అంత ఇంత కాదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనలో భాగంగా గిరిజనులకు చెందవల్సిన 6శాతం రిజర్వేషన్‌ని సింగరేణిలో భర్తీ చేయాలని బ్యాక్‌లాక్ ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టాలని వారు అప్పటి తెలంగాణ విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, గిరిజనశాఖ మంత్రి అజ్మీరచందులాల్, మహబూబాబాద్ ఎంపి సీతారాంనాయక్, నిజామాబాద్ ఎంపి, టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, పిసిసి ప్రెసిడెంట్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, రాములునాయక్, ఎమ్మెల్యేలు రేగ కాంతారావు, కనకయ్య, నడిపెల్లి దివాకర్‌రావులకు వినతిపత్రాలను అందజేసి సత్వరమే భర్తీ ప్రక్రియ చేపట్టాలని వారు వేడుకున్నారు. స్పందించిన ప్రజా ప్రతినిధులు శాసనసభలో జీవన్‌రెడ్డి విషయాన్ని లేవనెత్తి సింగరేణిలో గిరిజన బ్యాక్‌లాక్ ఉద్యోగాలను భర్తీచేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. శాసనమండలిలో రాములునాయక్ మాట్లాడుతూ గిరిజనులకు చెందవల్సిన 665 ఉద్యోగాల ప్రక్రియ సింగరేణిలో చేపట్టాలని విషయాన్ని లేవనెత్తారు. అప్పటి ఎస్సి లెజిస్లేటివ్ కమిటి చైర్మన్ హత్మంతు షిండె సీఅండ్ఎండి దృష్టికి గిరిజనుల బ్యాక్‌లాక్ ఉద్యోగాల భర్తీకి త్వరగా నోటిఫికేష్ ఇవ్వాలని తెలిపారు. స్పందించిన సీఅండ్ఎండి శ్రీధర్ ఎట్టకేలకు 2017 జూలై 27 రోజున 665 బదిలీ వర్కర్ల ఉద్యోగాలను గిరిజనులచే భర్తీ చేయాలని చారిత్రాత్మకమైన ఉద్యోగ నోఫికేషన్‌ను సింగరేణి యాజమాన్య ప్రకటించింది. దీనికి సంబంధించిన రాత పరీక్షను 2018 జూన్ 10 రోజున రాత పరీక్షను సింగరేణి యాజమాన్యం నిర్వహించడం జరిగింది. పరీక్ష అనంతరం యాజమాన్యం ఫలితాలను ప్రకటించవల్సి ఉండగా రాత పరీక్ష మరుసటి రోజే కొంత మంది హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. దీంతో ఫలితాల ప్రకటనను కోర్టు ఆదేశాల మేరకు యాజమాన్యం నిలిపివేయడం జరిగింది. కోర్టు ప్రకటనతో నిలిచిపోయిన ఫలితాలపై స్పందించిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మరియు గిరిజనులలోని ప్రముఖులతో భూపాలపల్లిలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మణ్‌నాయక్ ఐపిఎస్, ఐజిపి, జిబిడబ్ల్యూఎస్ ప్రెసిడెంట్, గ్రూప్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హన్మంతునాయక్, అప్పటి మహబూబాబాద్ ఎంపి సీతారాంనాయక్ వారి సమక్షంలో కోర్టులో వేసిన పిటిషన్‌లను ఏ విధంగా పరిష్కరించాలని చర్చించారు. అనంతరం ఒక సీనియర్ న్యాయవాదిని నియమించడం జరిగింది. తదుపరి సంఘం నాయకులు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌ను విన్నవించగా అసెంబ్లీలో బ్యాక్‌లాక్ ఉద్యోగాలకు సంబంధించిన ఫలితాలను ప్రకటించి భర్తీ చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో స్పందించిన గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఇదే విషయంపై కోల్‌బెల్టు ఎమ్మెల్యేలు హరిప్రియనాయక్, బాల్కసుమన్, నడిపెల్లి దివాకర్, రేగకాంతారావు, దుర్గం చిన్నయ్య, ఆత్రం సక్కు, రాములునాయక్ వీరితో పాటు టీబిజికేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాలరాజిరెడ్డిలు సీఎం దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సీఎం సీఅండ్ఎండిని ఈ ప్రక్రియ వెంటనే భర్తీ చేయాల్సిందిగా కోర్టులోఉన్న కేసును పరిష్కరించి నియామక ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. 2021 డిసెంబర్ 27 నాడు 665 గిరిజన బదిలీ వర్కర్ల ఉద్యోగాలపై ఉన్న కోర్టు కేసులన్నింటిని కొట్టివేస్తు నియామక ప్రక్రియ సింగరేణి యాజమాన్యం చేపడాల్సిందిగా తెలంగాణ హైకోర్టు సంచలనాత్మకమైన తీర్పును వెల్లడించింది. స్పందించిన సింగరేణి యాజమాన్యం 2022 మే 6న బదిలీ వర్కర్ల ఫలితాలను ప్రకటించింది. ఫలితాలను ప్రకటించడంలో సీఅండ్ఎండి శ్రీధర్, డైరెక్టర్ బలరాంనాయక్‌ల కృషి విశేషమైంది.





### 665 గిరిజన కుటుంబాల్లో సింగరేణి వెలుగులు..

ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందంటే దీని వెనకాల ఆది నుండి వెన్నంటే ఇప్పటి వరకు కృషిచేస్తున్నటువంటి నాయకులు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అప్పటి అధ్యక్షులు మరియు ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ పంతులానాయక్ కృషి అమోఘమైనది. అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టదని అంటారు. స్వార్థ ప్రయోజనాలతో కూడుకున్న సమాజంలో నాకెందుకులే అని అనుకునే ఈ రోజుల్లో గిరిజన కుటుంబాలకు నేనున్నానని భరోసానిస్తు 665 గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపిన మహానీయులు పంతులా. ఇతను ప్రస్తుతం జైపూర్‌లోని థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సూపరిండెంటెండ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అందరిలాగా నాకేందులే అని వదిలేయలేదు. హైకోర్టులో తనవంతు కృషిగా చాలాసార్లు ఈ ఉద్యోగాల కేసు విషయంలో కోర్టు మెట్లను ఎక్కడం జరిగింది. గిరిజన జాతికి న్యాయం జరగాలి అంటే సింగరేణిలో న్యాయబద్ధంగా రావల్సిన 665 ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పట్టువీడని విక్రమార్కుడిలా వ్యవహరించారు. ఎట్టకేలకు సాధించి దాని ఫలితం నేడు 665 గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేర్చడంలో 665 గిరిజన కుటుంబాలకు చేయూతనివ్వడంలో విశేషకృషిచేసిన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులకు, ముఖ్యంగా పంతులాకు ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల కుటుంబాలు వారికి హర్షం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిజేశారు.

## ఎస్ఐ పోస్టుల రాత పరీక్షను పగడ్బంధీగా నిర్వహించాలి

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

ఎస్ఐ పోస్టుల నియామక ప్రిలిమినరి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పి, పోలీస్ నోడల్ అధికారి అచ్చేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్‌పోలీస్ హెడ్‌క్వార్టర్‌లోని సమావేశ మందిరంలో పరీక్షల అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 7న నిర్వహించబోయే ఎస్ఐ పోస్టుల రాత పరీక్షల కేంద్రాలలో అభ్యర్థులకు మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఉదయం 10 గంటల తర్వాత అభ్యర్థులకు ఒక్క నిమిషయం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. పరీక్షలకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్‌టికెట్‌లో పొందపర్చి ఉంటాయని అభ్యర్థులు ఒకటికి రెండు సార్లు ఆ నిబంధనలు చదువుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ ఇతర వస్తువులను అనుమతించబోమని ముఖ్యంగా చేతులకు గోరింటాకు, మెహింది లాంటి పెట్టుకోవడం ద్వారా బయోమెట్రిక్‌లో వేలి ముద్రలు జరిగా వచ్చే అవకాశం ఉండదని దీని ద్వారా అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. ఎంపిక విధానం పూర్తిగా పారదర్శంగా జరుగుతుందని అభ్యర్థులు గుర్తించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పరీక్ష కేంద్రాల సీఎస్‌లు, అబ్జర్‌వర్లు, రూట్ అధికారులు పోలీసులు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నాగుల పంచమి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**



నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాగు పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. భైంసా శివారులోని నాగదేవత ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఇండ్లలో అన్నదమ్ముళ్లకు, అక్క చెల్లెళ్లు పాలతో కాళ్లు కండ్లు కడిగి ఆశీర్వాదాలు అందజేశారు. పుట్టల్లో పాలు పోసి పూజలు చేశారు. అన్నదానాలు నిర్వహించారు.

# కుటుంబ కలహాలతో దంపతుల మృతి

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

✷ భార్య నీటకుంటలో దూకి ఆత్మహత్యాయత్నం ✷ భార్యను కాపాడేందుకు భర్త దూకడంతో ఇద్దరు మృతి ✷ గూడెం గ్రామంలో తీవ్ర విషాదం



చింతలమానేపల్లి,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గూడెం గ్రామానికి చెందిన పాలె సంతోష్ (31), పాలె మంగుబాయి(28) ఇద్దరు భార్యభర్తలు. వీరికి 12 ఏళ్ల క్రితం వివాహం జరగగా వీరి జీవిత దాంపత్యం కొన్నేళ్లుగా సాఫీగా సాగినా, గత 3 సంవత్సరాల నుండి కుటుంబంలో భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో కలహాలు మొదలయ్యాయి. మంగళవారం ఉదయం గొడవ పడ్డ దంపతులు క్షణికావేశంతో తన ఇంటి సమీపంలోని వ్యవసాయ భూమిలో ఉన్న నీటి కుంటలో పాలె మంగుబాయి (28) ఆత్మ హత్య చేసుకునేందుకు నీటిలో దూకగా భర్త వెంటనే గమనించి మంగుబాయిని రక్షించే క్రమంలో ఇద్దరికి ఈత రాకపోవడంతో అందులోనే మునిగి ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు, ఎస్ఐలు విజయ్, వెంకటేష్‌లు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాల్లతో ఇద్దరి శవాలను బయటికి తీయించారు.

మృతుల కుటుంభీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. భార్యభర్తల మృతితో గూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా కుటింభీకులు, బంధువుల రోధనలు మిన్నంటాయి.

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 12 మందికి ఆపరేషన్ అవసరమని వీరికి విడతల వారిగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని నిర్వాహికులు తెలిపారు. ప్రతీ మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడుతుందని, కంటి శుక్లాలు ఉన్న వారు కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో 35 మంది హాజరు కాగా 15 మందికి శస్త్ర చికిత్స అవసరమని వీరికి లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచిత ఆపరేషన్‌లు చేపిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్తమాలజిస్ట్ వసీ, రఘు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెక్కు అందజేత

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త



పెంచికల్‌పేట్ మండలంలోని మొట్లగూడ బస్టాండ్ వద్ద జూన్ 15వ తేదీన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన బసంతి మండల్ కుటుంబానికి మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహకారంతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ నుండి మంజూరై రూ. 95100 చెక్కును తహసీల్దార్ అనంతరాజు, తెరాస మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో లోడ్‌పెల్లి సర్పంచ్ జాజిమొగ్గ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు బండ వెంకటాచలం, తోరె బాపురావు, బండి మహేష్, తెలిగె మల్లేష్ పాల్గొన్నారు.

## శివ మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జడ్పి వైస్ చైర్మన్

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త




కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో కుమ్రం భీం జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి మండలంలోని ఈస్‌గాం శివ మల్లన్న ఆలయం వరకు శివభక్తుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హరహర మహాదేవ్ నినాదాతలో కావడి యాత్ర నిర్వహించారు. కావడి యాత్రలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ కాసం శ్రీనివాస్ పాల్గొని ఆలయంలో పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

## పీరీల బంగ్లాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆర్డీవోకు వినతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త



పీరల బంగ్లాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మౌలా అలీ సేన రాష్ట్ర ఇంచార్జి సయ్యద్ జాకీర్ సాబ్రీ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో వికర్ణదాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీరీల పండుగను హిందు, ముస్లీంలు కలిసి మెలిసి కుల మతాలకు అతీతంగా నిర్వహించుకుంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి పీరీల బంగ్లాలను అభివృద్ధి చేయాలని అదే విధంగా పీరీల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఆయన కోరారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడగింపు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ఆద్వర్యంలో 2022-23 సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం కొరకు ఈనెల 16వ తేది వరకు పొడగించినట్లు కాగజ్‌నగర్ ఎస్‌కెఇ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్, తత్సమాన అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా డిగ్రీ 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు తమ యొక్క ట్యూషన్ ఫీజును గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లించాలని ఇతర వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌ను లేదా 9866398678 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జైనూర్,ప్రభాతవార్త



మండలంలోని ఆశపల్లి సోమాజిగూడ గ్రామానికి చెందిన మడావి శేకు (25) రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం జారి పడి మృతిచెందాడు. ఎస్ఐ మధూకర్ తెలిపిన వివరాల ప్రకారం.. శేకు గత నెల 31న వరుసకు తమ్ముడు అయ్యే గజానంద్ యొక్క పిల్లలు అయినా సితాబాయి, ఈవ్వర్‌లను స్కూటిపై పొచ్చంలొద్ది పాఠశాలకు దింపి తిరిగి గ్రామానికి వెళుతండుడగా ఉషెగాం గ్రామ సమీపంలో స్కూటి జారి కింద పడ్డారు. దీంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. విషయం గమనించిన స్థానికులు జైనూర్ దవాఖానాకు తరలించగా మెరుగైన చికిత్స కోసం వైద్యులు రిమ్స్‌కు రెఫర్ చేశారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి రెఫర్ చేయగా ఉస్మానియా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తెల్లవారు జామున మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. తండ్రి మడావి లచ్చు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ఉచిత ఆయుర్వేద శిబిరం

ఆదిలాబాద్, ప్రభాతవార్త



తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో భారతీయ వైద్య పితామహుడు ఆచార్యచరక్ జయంతి పురస్కరించుకొని ఈ సందర్భంగా మంగళవారం ఉచిత ఆయుర్వేద శిబిరం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆచార్యయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, నిద్రలేమి, దగ్గు దమ్ము, వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచిత ఆయుర్వేద ఔషదాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రెండవ ఆగస్టు 15 వరకు మండలంలో వివిధ గ్రామాలల్లో ఉచిత ఆయుర్వేద శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, కారోబారి కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది జయబాబు, ఆశావర్కర్ లక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగు పర్చాలి

జైనూర్,ప్రభాతవార్త

పాఠశాలకు వస్తున్న విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగు పర్చాలని జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని పిలుపునిచ్చారు. పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, పాఠశాల చైర్మన్ షేక్ మౌలా, నజీముద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

